నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 12, జనవరి 2025 8 పేజీలు



# అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు



- 26 నుంచి నాలుగు హామీలు అమలు కాబోతున్నాయి
- పాతవి అలాగే.. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తాం
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

6లో

# మంత్రి తుమ్మల చొరవతో పూసుకుంటా గ్రామానికి మహర్దశా



- గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం
- పలు శంకుస్థాపన కార్యక్రమాల్లో తుమ్మల
- అడుగడుగునా తుమ్మలకు నీరాజనం పట్టిన గిరిజనులు
- సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - దమ్మపేట మండలంలోని పూసుకుంట, కటుకూరు ప్రజలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత అనుబంధ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని దట్టమైన అటవీలో ఉన్న పూసుకుంట, కటుకూరు గ్రామాల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ జితిష్ వి పాటిల్, ఐటిడిపిఓ రాహుల్ తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు వంతెనలను, పూసుకుంట నుండి రాచన్నగూడెం బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

2లో

# ప్రజ భూ సమస్యల పరిష్కారానికి భూ సర్వే...



- రాష్ట్రంలో మోడల్‌గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉండాలి
- జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఒక్కొక్క గ్రామంలో భూ సర్వే
- భూ సర్వే ద్వారా భూ ఆసాములకు భద్రత
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి..
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)- జిల్లాలోని భూ సమస్యల పరిష్కారానికై చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం భూ సమస్యల చేపట్టాల్సిన చర్యలు పై ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు , జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి రెవెన్యూ అధికారులతో ఐ డి ఓ సి కార్యాలయం స్టేట్ చాంబర్లో అయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల అవసరాల కోసం భూ సమస్యల పరిష్కారానికి భూ సర్వే చేపట్టాలని దానికి గాను సాధ్యాసాధ్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2వ పేజీలో...





- అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు
- జనవరి 26 నుంచి పేదోడు మెచ్చే నాలుగు హామీలు అమలు కాబోతున్నాయి
- ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ న్యాయం జరుగుతుంది
- ఎవరో రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దు
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌తో కలిసి లబ్దిదారులకు పట్టాలు అందజేత

# పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం

ఖమ్మం సూర్య బ్యూరో : పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం అర్బన్ మల్లెమడుగు గ్రామంలో శనివారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్దిదారులకు పట్టాలు అందించారు. లబ్ధిదారుల కోరిక మేరకు వారి ప్లాట్లలోకి వెళ్లి పాలను పొంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతికి ముందే అర్హులైన పేదలకు ఇళ్ల పంపిణీ ప్రక్రియ మొదలైందని అన్నారు. 2వ పేజీలో...



# సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం బ్యూరో, సూర్య న్యూస్: సూర్య దినపత్రిక ఇంగ్లీష్ మాస సంవత్సరం 2025 క్యాలెండర్ ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ ఆవిష్కరించారు శనివారం ఈ కార్యక్రమం ఖమ్మం లోని శ్రీనగర్ కాలనీలోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్లో నేటి దినపత్రిక “సూర్య” క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది ఈ కార్యక్రమం టీ యు డబ్ల్యు జె ఐ జె యు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు నేటి దినపత్రిక “సూర్య” బ్యూరో ఇంచార్జ్ పసుపులేటి సత్యనారాయణ, టీయూడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, రఘునాథపాలెం రిపోర్టర్ పేరబోయిన పుల్లారావు ,సబ్ ఎడిటర్&బి యం పిట్టల కిరణ్ కెమెరా మెన్ ఎల్ ప్రవీణ్ కుమార్, ఖానాపురం హవేలీ రిపోర్టర్ యోనా, అర్బన్ రిపోర్టర్ ఇనిగండ్ల శ్రీనివాస్, వైరా ఆర్సి అతా ఉల్లా, వైరా రూరల్ రిపోర్టర్ వినోద్ ,కొనిజర్ల మండల రిపోర్టర్ పగడాల మధు, కూసుమంచి రిపోర్టర్ ఇరుగు శ్రీనివాస్, ఖమ్మం రూరల్ రిపోర్టర్ సూర్య విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న ట్యాంకర్ లారీని ఢీకొట్టిన మరో లారీ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : పెనుబల్లి మండలం టేకులపల్లి శివారులో జాతీయ రహదారిపై ఆగి ట్యాంకర్ లారీని మరో లారీ ఢీ కొట్టిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి.

2లో

# మంత్రి తుమ్మల చొరవతో పూసుకుంటా గ్రామానికి మహర్దశ





మొదటి పేజీ తరువాయి



ముందుగా దట్టమైన అటవీ మార్గం ద్వారా పూసుకుంట మీదుగా కటుకూరు గ్రామానికి చేరుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ ఎమ్మెల్యే, కలెక్టర్, ఐటీడీఏ పిఓతో కలిసి సుమారు రూ. 1.30కోట్లు నిధులతో హై లెవెల్ వంతెనల నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి, శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం పూసుకుంట అటవీలో నిర్మించబోయే మరో రెండు వంతెనల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు, అనంతరం కటుకూరు నుండి రాచన్నగూడెం వరకు 4.18కోట్లు నిధులతో నిర్మించబోయే బీటీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పూసుకుంట గ్రామంలో ఓ రైతు వ్యవసాయ భూమిలో పామాయిల్ మొక్కలు నాటి, ఐటీడీఏ ద్వారా ఏర్పాటుచేసిన వ్యవసాయ విద్యుత్ మోటర్లు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. పుసుకుంట గ్రామం లో ఏర్పాటుచేసిన సమావేశంలో పూసుకుంట, కటుకూరు ప్రజల జీవితంలో వెలుగులు నింపడానికి వివిధ శాఖల నుండి సమాచారం సేకరించారు. అనంతరం తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పూసుకుంట, కటుకూరు ప్రజల జీవితంలో వెలుగులు నింపడమే తన లక్ష్యమని అన్నారు. ఈ రెండు గ్రామాల ప్రజలు వారు అభివృద్ధి చెందడానికి ఏది కావాలన్నా అందిస్తామని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా పూసుకుంట, కటుకూరు ప్రజలు కోరుకుంటున్న రోడ్డు మార్గాన్ని కూడా మూడు నెలల్లో పూర్తిచేసి ఉగాది నాటికి ప్రారంభిస్తామని అన్నారు. కొండరెడ్ల కాపాడుకుంటామని, వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నామని, పూసుకుంట కటుకూరు గ్రామాలపై అన్ని శాఖల జిల్లా అధికారులు దృష్టి పెట్టాలని, ప్రతి వారం అధికారులు పూసుకుంట గ్రామానికి వచ్చి వెళ్లాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. త్వరలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు. విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయం, మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. పూసుకుంట, కటుకూరు గ్రామాల్లో ఉన్నా ప్రతి చిన్నారి చదువుల్లో రాణించాలని, ఎవరూ కూడా ఇంటి వద్ద ఉండకుండా చూడాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. విద్య ద్వారానే పేదల జీవితాల్లో మార్పు తీసుకురాగలుగుతామని, మంచిగా చదువుకొని కుటుంబ సభ్యుల్లో ఒకరు ఉద్యోగం సాధిస్తే ఆ కుటుంబం జీవితాంతం సుఖ సంతోషాలతో ఉంటుందని ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలన్నారు. రైతులు ఉద్యాన పంటలు సాగు చేయాలని కోరారు.

### సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నందుకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సీఎం రేవంత్ రెడ్డి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పూసుకుంట కటుకూరు ప్రజల ఎన్నో ఏళ్ల కళ నేడు నెరవేరిందన్నారు. ఎన్నికల సమయంలో ఇక్కడ ప్రజలకు ఆనాడు వంతెనలు, రోడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామని అన్నారు. ప్రజలు ప్రభుత్వ ప్రోత్సాహాలు అందిపుచ్చుకొని తమ జీవితాలలో వెలుగులు నింపుకోవాలని, వ్యక్తిగత పాటించాలని గ్రామస్తులకు రిక్వెస్ట్ చేశారు. పరిశుభ్రత

### పూసుకుంట, కటుకూరు ప్రజలకు సంక్రాంతి పండుగ ముందే వచ్చింది -కలెక్టర్ జితేష్ వి పాటిల్

పూసుకుంట, కటుకూరు ప్రజల ఎన్నో ఏళ్ల కళగా మిగిలిపోయిన బీటీ రహదారికి నిర్మాణానికి నేడు పనులు ప్రారంభించుకున్నందుకు పూసుకుంట ప్రజలకు సంక్రాంతి పండుగ అడ్వాన్సా ముందే వచ్చేసిందని కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. పూసుకుంట, కటుకూరు గ్రామాలపై అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టామని, ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### పూసుకుంట గ్రామస్తులకు దుస్తులు పంపిణీ

పూసుకుంట గ్రామస్తులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ ఐటిడిఏ పిఓ దుస్తులు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగ సమీపిస్తుండడంతో ఆ గ్రామానికి వచ్చినందుకు వారికి దుస్తులు పంపిణీ చేశారు. గ్రామంలోని చిన్నారులకు నైట్ డ్రెస్ లు, షూస్, అందించారు. చిన్నారులకు పంపిణీ చేస్తున్న సందర్భంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిన్నారులతో సరదాగా మాట్లాడుతూ సంతోషపడ్డారు.

### మంత్రి తుమ్మల వచ్చాకే మా గ్రామానికి కళ వచ్చింది

గ్రామ పరిస్థితులపై స్థానికుల నుంచి అభిప్రాయాలు తెలుసుకుంటున్న క్రమంలో 70 ఏళ్ల నాగమ్మ అనే వృద్ధురాలు తుమ్మల ను పొగడ్తలతో ముంచెత్తింది. ఎన్నో తరాలుగా తమ గ్రామాన్ని ఎంతమంది సందర్శించి పోతున్నారని, ఆ తర్వాత ఎవరూ కనిపించడం లేదని కానీ తుమ్మల నాగేశ్వరరావు వచ్చిన నెల రోజుల్లోనే అన్ని అధికారులు గ్రామంలో పర్యటిస్తూ గ్రామస్తులను అడిగి తెలుసుకొని నీళ్ల బోర్లు, పామాయిల్ మొక్కలు,రోడ్లు వెంటనే ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందటం తన కళ అని అది తుమ్మలతోనే సాధ్యమని పొగడ్తలతో ముంచెత్తింది. ఈ కార్యక్రమాలలో మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ ఎల్లిన రఘువరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షులు ఎండీ వాలిపాషా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు యర్రగొర్ల రాధాకృష్ణ, పగడాల రాంబాబు, కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్, ఐయన్ టీయూసీ అధ్యక్షులు రొయ్యల కుమార్, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, డిప్యూటి తహసీల్దార్ వాణి, తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం

మొదటి పేజీ తరువాయి




అందులో భాగంగా ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి పట్టాలు అందించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం పూర్తి అయిందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు, గ్రామ పెద్దలు నిర్ణయం మేరకే అర్హులను గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాని వారు ఎవరో రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దని పేదలకు సూచించారు. మరో పదిహేను రోజుల్లో అంటే ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూసేందుకు ఇచ్చిన మాట ప్రకారం మరో నాలుగు హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. భూమి లేని రైతు కూలీలకు రెండు విడతలుగా ఏడాదికి రూ. 12వేలు ఇచ్చే కార్యక్రమం, భూమి ఉండి సాగు చేసుకునే ప్రతి రైతుకు ఎకరాకు ఏడాదికి రూ. 12 వేలు, అర్హులైన ప్రతి పేదవాడి కుటుంబానికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియతో పాటు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5లక్షలు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి న్యాయం చేకూరే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, 1వ, 59వ,60వ డివిజన్ల కార్పొరేటర్లు హుస్సేన్ , నిరంజన్, బట్టపోతుల లలితా రాణితో పాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజ భూ సమస్యల పరిష్కారానికి భూ సర్వే

మొదటి పేజీ తరువాయి



కొత్తగూడెం నియోజకవర్గం భూమి వివరాలను మ్యాప్ ద్వారా పరిశీలించారు. ప్రతి గ్రామంలో భూమి సాగు చేస్తూ జీవనాన్ని సాగిస్తున్న ప్రజలకు వివిధ కారణాలవల్ల భూ సమస్యలు ఉన్నాయని పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. దీనిలో భాగంగానే గిరిజన జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐదు నియోజకవర్గాలలో స్థానిక శాసన సభ్యుల సూచన మేరకు ప్రతి నియోజకవర్గంలో ఒక పెద్ద సర్వే నెంబర్ ను తీసుకొని ఆ సర్వే నెంబర్ లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి, అటవీ భూమి, పట్టా భూమి ఉండటం వలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. తరతరాల నుండి అనేక రాజకీయ పార్టీలు వ్యక్తులు అధికారులు వస్తున్న గాని సమస్యకు తగిన పరిష్కారం చూపలేదని, ఈ భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి గాను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. దీనిలో భాగంగా బైఫరిగేషన్ చేయడానికి సాధ్య అసాధ్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో మంజూరు చేసినటువంటి లావణ్య పట్టా రికార్డులు ప్రస్తుత కార్డుల్లో ఉన్న భూమిని సరి చూడాలని ఆదేశించారు. దీని ద్వారా బోగస్ పట్టాలను రద్దు చేయొచ్చని అధికారులకు సూచించారు. జిల్లా లో ఏ సర్వే నెంబర్లు ఎంత భూమి ఉంది పట్టా భూమి ఎంత, అటవీ భూమి ఎంత, ప్రభుత్వ భూమి ఎంత సర్వే ద్వారా తెలిపోతుందని దీని ద్వారా భూ సమస్యల కు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. భూమి సర్వే చేయడానికి గాను అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదునాతన పరికరాలను ఉపయోగించి భూ సర్వే ను ఫిబ్రవరి లో పూర్తి చేయాలన్నారు. భూ సర్వేకు అవసరమైన సర్వేయర్లను నియమించుకోవాలన్నారు. అదేవిధంగా భూ సర్వే ప్రక్రియ కు ప్రత్యేక అధికారిని నియమిం చాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు ఆదేశించారు. రాష్ట్రం లోనే భూ సమస్యల పరిష్కారానికి జిల్లా మోడల్ గా నిలవాల న్నారు. దీని ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి, భూ ఆసాముల కు భద్రత చేకూరుతుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, ఉమ్మడి ఖమ్మంజిల్లా ఏడి సర్వే ల్యాండ్, రికార్డ్ అధికారి శ్రీనివాసులు, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, కొత్తగూడెం నియోజకవర్గం తాసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న ట్యాంకర్ లారీని ఢీకొట్టిన మరో లారీ

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం నుండి ఖమ్మం వెళుతున్న ట్యాంకర్ లారీ డీజిల్ అయిపోవడంతో రోడ్డుపై నిలిచిపోయింది. సత్తుపల్లి మండలం వేంసూరు నుండి కల్లూరు కి ధాన్యం లోడు తో వెళు తున్న లారీ అదుపుతప్పి ట్యాంకర్ వెనుక భాగంలో ఢీ కొనడంతో లారీ డ్రైవర్ కల్లూరు కి చెందిన ఇమ్మడి ఆదినారాయణ తీవ్ర గాయాలు అయ్యాయి. ధాన్యం లారీ క్యాబిన్ నుజ్జు నుజ్జు అయింది. ధాన్యం బస్తాలు రోడ్డు మీద పడిపోయాయి. ఇరువైపులా కిలోమీటర్ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. వియం బంజర్ ఎస్ఐ కె. వెంకటేష్ తన సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరుకొని జెసిపి లతో రోడ్డుపై ఉన్న లారీలను తొలగించి ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించారు. డ్రైవర్ ని పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఒకేరోజు మూడు ఇళ్లలో చోరీ

## రెండున్నర తులాల బంగారం, 53 తులాల వెండి అపహరణ

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – మండలంలోని మాచినేని పేట తండాలో మూడు ఇళ్లలో చోరీ జరిగింది. దొంగలు బీరువాల్లోని రెండున్నర తులాల బంగారం,53 తులాల వెండి నగలను అపహరించారు. జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి వివరాలను వెల్లడించారు. ఈనెల 10 వ తేది శుక్రవారం సాయంత్రం మాచినేని పేటతండాకు చెందిన మాలోత్ రాజ్య, సోమ్లా, కరుణ కూలి పనులకు వెళ్లి పనులు ముగించుకుని ఇంళ్లకు వచ్చి చూడగా,తమ ఇళ్ళలోని ఇనుప బీరువాలను గుర్తు తెలియని దొంగలు పగులగొట్టి ,సుమారు రెండున్నర తులాల బంగారాన్ని, 53 తులాల వెండిని దొంగిలించుకుని పోయారని, దొంగల ఆచూకీ కనుగొనవలసిందిగా మాచినేనిపేట గ్రామానికి చెందిన మాలోతు సోమ్లా ఫిర్యాదు చేసారని ఎస్సై రవి పేర్కొన్నారు. సోమ్లా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ను వేగవంతం చేసామని తెలిపారు. ఒకే రోజు మూడు ఇళ్లలో చోరీలు జరగడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

సూర్య www.suryaa.com

ఆదివారం 12, జనవరి 2025

## కేఎల్ ఆర్‌బి ఫార్మసీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణలు, భోగిమంటలు, విచిత్ర వేషాలు



**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)–** పట్టణ పరిధిలోని కె.ఎల్.ఆర్ బీఫార్మసీ కళాశాల ఆవరణలో కేఎల్ఆర్ విద్యాసంస్థల తో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల విద్యార్థులు నూతన వస్త్రాలతో విచిత్ర వేషధారణలతో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ కే నాగమణి మాట్లాడుతూ తెలుగు ప్రజలంతా సంక్రాంతి పండుగను ఎంతో ఉత్సాహంగా ఘనంగా జరుపుకుంటారన్నారు. పండుగలు గంగిరెద్దులవారు హరిదాసులు కీర్తనలు ప్రజల్లో మంచి ఆసక్తిని కలిగిస్తాయని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన విచిత్ర వేషాలు, భోగి పండ్లు, రామదాసు వేషధారణ, తదితర కార్యక్రమాలతో పాటు భోగి మంటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కేఎల్ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్లు నాగార్జున రెడ్డి ,సింధూ రెడ్డి, మురళీ ప్రసాద్ కాశయ్య కేఎల్ఆర్ విద్యాసంస్థల ప్రిన్సిపాలు విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు పత్రికలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం మణుగూరు ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం సూర్య దినపత్రిక మణుగూరు ఆర్ సీ ఇంచార్జి నెహ్రూ ఎమ్మెల్యే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజా సమస్యలు పై మంచి మంచి కథనాలు ప్రచురిస్తూ పాఠకుల మన్నన పొందుతుందన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరినాక్ నవీన్ జిల్లాసియూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమటం నరేష్, పర్వత నరేష్, అశ్వాపురం, మణుగూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు,మల్లెబోయిన నాగేశ్వరరావు, మహేష్, స్టాలిన్, చంటి, గోపి,ఏకాంబరం, కిరణ్, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో బోర్ ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని అందజేసిన తిరుపతమ్మ మాలధార భక్తులు



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో గొంది గూడెం ఉమ్మడి గ్రామపంచాయితీ, తుమ్మల చెరువు గ్రామపంచాయితీ పరిధిలోని తిరుమలమ్మ మాలాధారణ భక్తులు మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్ లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లని మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించారు. గొందిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం భక్తులకు నిలయంగా ఉంటూ ఆదివాసి గూడేలలో దైవభక్తి భావజాలాన్ని వ్యాపింప చేస్తూ ప్రజలలో భక్తి భావాలను మానవతా విలువలను నింపుతున్నదన్నారు. కానీ సదరు దేవాలయము గజ స్థంభం కూలిపోయినదని,నీటి సదుపాయం కూడా లేదని అలానే సివెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బోర్వెల్, ధ్వజస్తంభం తిరిగి నిర్మించాలని వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి గొంది గోపాలకృష్ణ, పాయం సర్వేశ్వరరావు,కందుల శ్రీనివాసరావు,తిరుపతమ్మ మాలధార భక్తులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక ఆఫీస్ క్యాలెండర్ ఆవిష్కరించిన డీఎస్పీ రవీందర్ రెడ్డి



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** సూర్య దినపత్రిక ఆఫీస్ క్యాలెండర్ ను మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి శనివారం డి.ఎస్.పి కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం డీఎస్పీ ని సూర్య దినపత్రిక ఆర్ సీ ఇంచార్జి నెహ్రూ పుష్ప గుచ్చం అందజేసి శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, అశ్వాపురం మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, మల్లెబోయిన నాగేశ్వరరావు, మహేష్, కిరణ్, రాజా, చంటి, గోపి ఏడుకొండలు, ఏకాంబరం, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ రాష్ట్ర2వ మహాసభను జయప్రదంచేయండి –టియుసిఐ



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** మహబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 19న జరిగే రాష్ట్ర మున్సిపల్ రెండోవ మహాసభను సభను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎల్లన్న భవనంలో టియుసిఐ ఆధ్వర్యంలో ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రెండవ రాష్ట్ర మహాసభ పోస్టర్లను మున్సిపల్ వర్కర్లచే ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలి మాట్లాడుతూ వాటర్ సప్లై కార్మికులకు మేడే కానుక వర్తింప చేయాలని, వర్కర్లకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్ లలోను,129 మున్సిపాలిటీలలో సుమారు 60 వేల మంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, కార్మికులు ఉన్నారని, వారు నిత్యం పట్టణాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడే వారే మున్సిపల్ కార్మికులని తెలియజేశారు. ప్రజల కోసం పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం గత పాలకవర్గాల తప్పిదమన్నారు. మార్పు కోరుకొని అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైన కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికుల కు కనీస వేతనం రూ 26 వేలను అమలు చేయాలని ఆయన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 19న మహబూబాబాద్ లో జరిగే తెలంగాణ మున్సిపల్ రెండో మహా సభను జయప్రదం చేయాలన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు, కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వవలసి ఉండగా కేవలం రూ 15,600 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నదన్నారు. మేడే కానుక కేవలం శానిటేషన్ కార్మికులకే ఇవ్వటం ఇంజనీర్ విభాగం వాటర్ సప్లై కార్మికులకు మేడే కానుక ఇవ్వకపోవడం కరోనా కష్టకాలంలో కూడా పారితోషకం రూ 5, వేలు, వాటర్ సప్లై కార్మికులకు ఇవ్వకుండా వివక్ష చూపడం అన్యాయమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న వాటర్ సప్లై కార్మికులందరికీ కూడా మేడే కానుక ప్రకటించిన రూ 1వెయ్యి దాటవేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ, ఏరియా కమిటీ నాయకులు మాట్ల శ్రీను, మున్సిపల్ రాష్ట్ర నాయకులు చెడుపాక కుమార్, బోయపోతుల వెంకన్న, వాటర్ సప్లై అధ్యక్షులు మహేష్, సంపత్, టాటా మ్యాజిక్ కార్యదర్శి రాజేష్, జలంధర్ రెడ్డి, వీరస్వామి కొమరయ్య శంకర్ రాజు పాల్గొన్నారు.

## జూలూరుపాడు నుంచి నాచారం వరకు రామభక్తుల పాదయాత్ర






**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** అయోధ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణప్రతిష్ట వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జూలూరుపాడు, వెంగన్నపాలెం గ్రామాలకు చెందిన రామభక్తులు జూలూరుపాడు నుంచి ఏన్కూర్ మండలం నాచారం వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు పాదయాత్ర చేశారు. జూలూరుపాడు సీతారామ చంద్ర స్వామి ఆలయం వద్ద నుంచి సుమారు రెండు వందల మంది రామ భక్త బృందం పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. పాదయాత్రలో శ్రీ రామ నామస్మరణ,కీర్తనలు పాడుకుంటూ నాచారం అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. ధనుర్మాసం సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భద్రాద్రి పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో కనీస సౌకర్యాలు లేవు

### ఆర్భాటంతో ఇచ్చారు తప్ప..ఉండే అవకాశం లేదు

### నెలరోజులైన కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం...

### ఎటువంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా అంత హడావిడిగా ఎందుకు ఇచ్చినట్టు??



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం పట్టణంలో ప్రభుత్వం అధికారులు హడావిడిగా వరద బాధితులకు, కరకట్ట నిర్వాసితులకు, క్యాన్సర్ బాధితులకు, వితంతువులకు, కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లకు మూడు రంగుల జెండా కలర్ వేసి ఈ ప్రభుత్వం ఇచ్చినట్టు ఆర్భాటం తప్ప ఎటువంటి కనీస సౌకర్యాలు లేవని ప్రజలు నివాసం ఉండడానికి వీలుగా లేవని కనీస సౌకర్యాలు లేకుండా ప్రజలు ఏ విధంగా ఉండాలని బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో. కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు విమర్శించారు. ఎటువంటి సౌకర్యాలు కల్పించుకుంటూ అంత హడావుడిగా ఇల్లు ఎందుకు ఇచ్చినట్లు అని ప్రశ్నించారు. కనీసం విద్యుత్తు త్రాగునీరు సౌకర్యాలు లేకుండా ప్రజలు ఏ విధంగా నివాసం ఉంటారో ప్రభుత్వం చెప్పాలని అన్నారు. ఇప్పటికైనా డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పక్షాన ప్రభుత్వానికి ఏమైనా ప్రేమ ఉంటే సంక్రాంతి పండుగ లోపు కనీస సౌకర్యాలు కల్పించాలని. డబల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చిందని ఆనందపడాలోఉండడానికి వీలు లేదు అని బాధపడాలో అర్థం కాని స్థితిలో లబ్ధిదారులు ఉన్నారని అన్నారు. కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయపోతే లబ్ధిదారుల పక్షాన బిఆర్ఎస్ పోరాడుతుందన్నారు.

## సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ముగ్గుల పోటీలు





**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పిల్లల తల్లులకు , విద్యార్థినులకు ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. వీటితోపాటు ఆటపాటలను కూడా కూడా విద్యార్థుల కోసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయులు షాహిన్, శైలజ హాజరైయ్యారు. ముగ్గుల పోటీల్లో విజేతను నిలిచిన తల్లులకు, పిల్లలకు నగదు బహుమతి అందజేశారు. పిల్లల్లో ఉన్న సృజనాత్మక గురించి న్యాయ నిర్ణేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్స్ సాజు సబస్తియన్ మాట్లాడుతూ పిల్లలందరూ ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని భవిష్యత్తులో మరెన్నో బహుమతులను అందుకోవాలని ఆకాంక్షించారు.

# ఇల్లందు ఏరియా సేవాసమితి సమీక్ష సమావేశం




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా సేవా సమితి ఆధ్వర్యంలో ఇల్లందు 24 ఏరియా సేవా సమితి శిక్షణ కేంద్రంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమవేశం లో సేవా అధ్యక్షురాలు విసం రమ సేవా సమితి మెంబెర్స్, సేవా సమితి ట్రైనర్స్ పాల్గొన్నారు. అనంతరం 2025 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా విసం రమ సింగరేణి సేవా సభ్యులు మరియు సేవా ట్రైనర్స్ ని ఉద్దేశించి మాట్లాడుతూ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు నింపాలని అన్నారు అలాగే వృతి శిక్షణ తరగతులను పరివేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను ఇల్లందు ఏరియా సేవా సమితి ద్వారా ఓసి ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు సింగరేణి సేవాసమితి చేపడుతున్న ఉపాది అవకాశాలపై చర్చించారు. ఆసక్తి గల నిరుద్యోగ్య మహిళలకు, టైలరింగ్, మగ్గం, మరియు భ్యుటిషియాన్, కోర్సులతో పాటుగా ప్రస్తుత మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులను ఎంపిక చేసుకొని వాటిని నేర్చుకొనుటకు ఆసక్తి గల అభ్యర్థులను ఎంపిక చేయాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని తమ తమ వృతులలలో నైపుణ్యత అందుపుచ్చుకొని స్వయం ఉపాది పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవి మోహన్ రావు సేవా సమితి కోఆర్డినేటింగ్ ఆఫీసర్ సాయి స్వరూప్ సేవా కార్యదర్శి సులక్షణ, ఇతర సేవా సమితి సభ్యులు ట్రైనర్లు పాల్గొన్నారు.

# టూరిజం శాఖ ఆధ్వర్యంలో కనకగిరి గుట్టలకు పర్యాటకుల బృందం







### ఫలించిన జిల్లా కలెక్టర్ కృషి

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా పర్యటకశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బెండలపాడు గ్రామ శివారులోని కనకగిరి గుట్టలను శనివారం పర్యటకుల బృందం సందర్శించింది. టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ పర్యటనకు 15 మంది సభ్యుల బృందం స్థానిక సహకారంతో ఏడు కిలోమీటర్ల మేర దట్టమైన అడవుల్లో ఉన్న గుట్ట పైకి ఎక్కి అక్కడ ఉన్న ప్రకృతి అందాలతో పాటు కాకతీయులు నిర్మించిన కట్టడాలను గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఏపిఎం సంతోష్, పర్యాటకులకు వసతి ఆహార ఏర్పాటు చేశారు ఇదిలా ఉండగా రూ ఎనిమిది కోట్లతో ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని అటవీశాఖ ఆరు నెలలు క్రితం ప్రకటించింది. దీంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సైతం కనకగిరి ప్రాంతాన్ని టూరిస్ట్ ప్రాంతంగా చేయాలని తన వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అందులో భాగంగానే ఇటీవల జిల్లా కలెక్టర్ కనకగిరి గుట్టలను సందర్శించడంతోపాటు పలు శాఖల అధికారులను కూడా ఇక్కడికి పంపించి అధ్యాయనం చేయించారు. ఇంతటి చక్కటి ప్రదేశం ఈ రాష్ట్రంలో మరెక్కడా లేదని పర్యటకులకు చెప్పడంతో అందులో భాగంగా పర్యటకుల బృందం ఈ కనకగిరి గుట్టలను సందర్శించారు. పర్యాటకులను ఈ ప్రదేశానికి రావటానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ కు ఆదివాసి గిరిజనులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలను కార్పొరేషన్‌లో కలపొద్దు

### సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటికి వినతి



**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)–** సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో విలీనం చేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం సీనియర్ నాయకులు కాషాయం ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా కాసాని మాట్లాడుతూ సుజాతనగర్ మండలంలోని సుజాతనగర్, నాయకులగూడెం, కోమటిపల్లి, నిమ్మలగూడెం, లక్ష్మీదేవి పల్లి, మంగపేట, నరసింహసాగర్ గ్రామ పంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో విలీనం చేస్తున్నట్లు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకట్టించిందనీ సుజాతనగర్ మండలం ప్రస్తుతం ఇంకా గ్రామీణ స్వరూపంతోనే ఉందనీ అన్నారు. మండలంలో సుమారు ఐదు మంది వ్యవసాయ కూలీలు పనిచేస్తున్నారనీ తెలిపారు. సుజాతనగర్ మండలంలో చిన్న సన్న కారు రైతులు, చిన్న చిన్న చేతివృత్తిదారులు, కూలీలు వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలపై పని చేసుకుంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారనీ అన్నారు .కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వలన ఉపాధి హామీ పథకం రద్దయి వ్యవసాయ కూలీలకు పని దొరక్క బతుకు కష్టంగా మారుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడు గ్రామాలు కూడా పేద రైతులు వ్యవసాయ కూలీలు చేతి వృత్తిదారులు అధికంగా ఉండి ఇంకా అర్బన్ స్వభావం రాని గ్రామాలుగా ఉన్నాయని తెలిపారు. సుజాత నగర్ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన సుజాత నగర్ మండలం ఏర్పడి కూడా ఎనిమిది సంవత్సరాలు మాత్రమే అయింని మండల కేంద్రంగానే పూర్తి స్థాయి అభివృద్ధి కానీ ఈ ప్రాంతాన్ని కార్పొరేషన్ లో కలపడం వలన ప్రజల ఉపాధి దెబ్బ తినడమే కాకుండా అధిక పన్నుల భారం కూడా పేదలపై పడే అవకాశం ఉందనీ, అందుకని పేద వ్యవసాయ కూలీలు చిన్న సన్నకారు రైతులు చేతివృత్తులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అర్బన్ స్వభావం రాని సుజాత నగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో విలీనం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకొని మండల కేంద్రంగానే సుజాతనగర్ ను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, కున్సోత్ ధర్మ, వీర్ల రమేష్, మండల కమిటీ సభ్యులు కాట్రాల తిరుపతిరావు, గండమాల భాస్కర్, పాల్గొన్నారు.

# సింగరేణి గెస్ట్ హౌస్ నిర్వహణ పై మంత్రి పొంగులేటి అసంతృప్తి

### కల్లూరు మండలం నారాయణపురానికి వచ్చి కలవాలని సిబ్బందికి ఆదేశాలు



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్వంచలోని సింగరేణి గెస్ట్ హౌస్ నిర్వహణ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాల్వంచ పర్యటనకు శనివారం వచ్చిన ఆయన కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎంఎల్ఏలతో కలిసి గెస్ట్ హౌస్ కు వచ్చారు. ఈ సందర్భంలో అక్కడ సిబ్బంది చేసిన ఏర్పాట్లను చూసి అసహనం వ్యక్తం చేశారు. గదులు శుభ్రంగా లేకపోవడం, నిర్వహణలో లోపం ఉండటంతో అక్కడ ఉన్న సిబ్బందిని పిలిపించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయాన్నే కల్లూరు మండలం నారాయణ పురం గ్రామంలోని తన నివాసానికి సింగరేణి గెస్ట్ హౌస్ నిర్వహణ అధికారులు, సిబ్బంది అందరూ రికార్డ్స్ తీసుకుని హాజరు కావాలని ఆదేశించారు.

# ఈనెల 15న కాకర్లలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

### తెదేపా శ్రేణులకు,నందమూరి అభిమానులకు ఆరెం రామయ్య ఆహ్వానం



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని కాకర్ల గ్రామంలో ఈనెల 15వ తేదీన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ జరగనుంది. ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణలో తెదేపా శ్రేణులు, నందమూరి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆరెం రామయ్య పిలుపునిచ్చారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బాధ్యులు శీరబక్కన నర్సింలు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి రామనాదం, మాజి జిల్లా అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు, వైరా నియోజక వర్గ బాధ్యులు చెరుకూరి చలపతి, వివిధ మండల అధ్యక్షులు హాజరవుతారని పేర్కొన్నారు. జూలూరుపాడు మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం విస్తృతంగా నిర్వహిస్తున్నామని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేసి అత్యధిక స్థానాలు గెలుచుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 15న జరిగే ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆరెం రామయ్య ఆహ్వానించారు.

# కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖీ



**ఇల్లందు,సూర్య (మేజర్‌న్యూస్)–** సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసులకు జి.యం కార్యాలయం లో ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా డి.జి.యం.(పర్సనల్) జి.వి.మోహన్ రావు, కెఓసి ప్రాజెక్ట్ అధికారి గోవిందా రావు మాట్లాడుతూ ఇల్లందు ఏరియా కోయగూడెం ఉపరితల గని నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు వారి కుటుంబ సభ్యుల మరియు సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేయడమైనదని, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ సాయి స్వరూప్, అజయ్, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన ముందస్తు సంక్రాంతి సంబురాలు







**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** అశ్వారావుపేట మండలంలోని పలు పాఠశాలల్లో ముందస్తుగా సంక్రాంతి సంబురాలు శనివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రం అశ్వారావుపేటలోని శ్రీ గౌతమి స్కూల్‌తో పాటు మండల పరిధిలోని వినాయకపురం లిటిల్ బర్డ్స్ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణాన్ని అలంకరించి, భోగి మంటలు వేసి, నాట్యములు చేస్తూ సంక్రాంతి వేడుకలను ముందస్తుగా జరిపారు..హరిదాసుల వేషధారణ చేసిన చిన్నారులు ఆకట్టుకున్నారు. సంక్రాంతి వేడుకలను తిలకించిన అతిథులు ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భవష్యత్ తరాల వారికి మన సాంప్రదాయాలు, కట్టుబాటులు, పండుగలు గుర్తుఉండేలా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. చిన్నారులు పలు వేషధారణలతో అలరించారు.

# జే వి ఆర్ ఓ సి పి ఓ ఆఫీస్ వద్ద భారీ ధర్నా

## –సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారనికై ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో..




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను పెంచాలని,ఈఎస్ఐ ను అమలు చేయాలని, సంక్రాంతి పండుగ నేపథ్యంలో తక్షణమే వేతనాలు చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారానికై సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్–ఏఐటియుసి ఆధ్వర్యంలో జే వి ఆర్ పీ ఓ కార్యాలయం కాంట్రాక్టు కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం నాడు బారి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా మేనేజర్ శ్రీ రాజేశ్వరరావు గారికి నాయకులు వినతి పత్రం సమర్పించారు. సత్తుపల్లి ఏరియా కార్యదర్శి ఎస్.సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని,గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా అయిన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను అమలు చేయాలని,ఆరు నెలల ఈపీఎఫ్ డబ్బులను తక్షణమే చెల్లించి అందరికీ ఈపీఎఫ్ కార్డులు ఇవ్వాలని, సీఎంపిఎఫ్ పాస్బుక్కులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాలను ప్రతినెల సకాలంలో చెల్లించాలని కోరారు.ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఏఐటియుసి అన్ని విభాగాల కాంట్రాల కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాటాలను చేపడుతుందని,అందుకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ ధర్నాలో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ జి .వీరస్వామి,కే జి ఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు సత్తుపల్లి ఏరియా నాయకులు యోబు ,సూర్యప్రకాష్,భరణి, డి.ప్రసాద్,కాగితపు వెంకటేశ్వర్లు, నరసింహారావు ,లక్ష్మి,రాధ,ఏసు, కృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# రెజోనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందుగానే చిన్నారుల కేరింతల నడుమ, హరిదాసుల ఆటపాటలతో, భోగిమంటలతో అంభరాన్నంటేలా సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగంగా పల్లె వాతావరణాన్ని తలపించేలా రంగవల్లులు, గొబ్బెమ్మలు, గాలిప టాలు, బొమ్మల కొలువు, పిండి వంటకాలతో పాటు విద్యార్థుల హరిదాసుల వేషధారణలు, గంగిరెద్దుల ఆటలు మన సంస్కృతి, సాంప్రదాయలతో అందరిని ఆకట్టుకున్నాయి. బంతిపూలు, చెఱుకు గడలు, మామిడి తోరణాలతో రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ సంక్రాంతి వేడుకలకు అద్భుతమైన వేదికగా మారింది.సంక్రాంతి సంబరాలలో స్కూల్ డ్కెరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని మాట్లాడుతూ సూర్యభగవానుడు మకరరాశిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా గ్రామాలలో రైతుల వ్యవసాయం సమృద్ధిగా జరిగి కొత్త పంటలు ఇంటికి వచ్చినందున భోగి, మకరసంక్రాంతి కనుమ ను జరుపుకుంటామంటూ తల్లిదండ్రులు పతంగులు ఎగురవేయడానికి ఆధారమైన ధారంలాంటి వారని, ధారం తెగితే పతంగులు కింద పడిపోతాయంటూ విద్యార్థులు కూడా పతంగుల మాదిరిగా ఆకాశమంత ఎత్తులకు వెళ్ళి ఉన్నత స్థానాలను అధిరోహిస్తూ మన ఎదుగుదలకు కారణమైన తల్లిదండ్రులను, బందువులను, గురువులను మరచిపోకుండా విద్యను అందించిన స్కూల్‌కు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకరావలంటూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విలువలు, సంస్కృతి, సాంప్రదాయలు అందిస్తూ పండుగల గొప్పతనాన్ని తెలియజేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా ప్రణాళికలు చేస్తున్నామంటూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డ్కెరెక్టర్ కొండా కృష్ణవేణిగారు పాల్గొని, చిన్నారులకు భోగి పండ్లు పోసి, హారతి ఇచ్చి, హరిదాసులకు ధాన్యం దానం చేసి చిన్నారులు సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యంతో కలకాలం వర్ధిల్లాలని ఆశీర్వదించి అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యాంస్థలకు, తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు.

# వైరా ఐదో వార్డులో నేడే ముగ్గుల పోటీలు



**వైరాసూర్యమేజర్ న్యూస్:–**
వైరా శిరిడి సాయిబాబా మందిరం దగ్గర మధ్యా హ్నం రెండు గంటల నుండి సంక్రాంతి పండగ పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత తెలిపారు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు మరియు ముగ్గులు వేసిన ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులు కూడా అందిస్తున్నట్లు ఆమె తెలిపారు మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె తెలిపారు పేరు నమోదు కొరకు సంప్రదించండి సెల్ నెంబర్. 9908447676.. 8341181258

## గాలిబ్ పాషా గృహప్రవేశానికి హాజరైన మంత్రి పొంగులేటి కి ఘనస్వాగతం



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గాలిబ్ పాషా తనికెళ్ళ మెయిన్ రోడ్ వద్ద నిర్మించిన నూతన గృహప్రవేశ వేడుక కార్యక్రమం సందర్భంగా శనివారం రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి.శ్రీనివాసరెడ్డి హాజరై గాలిబ్ పాషా కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన మంత్రి పొంగిలేటికీ స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా గాలిబ్ పాషా ఇచ్చిన తేనీటి విందు ను స్వీకరించిన అనంతరం నూతన గృహం కలయతిరిగి గాలిబ్ పాషా,సతీమణి హసీనా బేగం,మాతృమూర్తి ఖాజాభీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు గాలిబ్ పాషా చిన్న కుమార్తె లిమ్రకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి చిన్నారిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొర్రా రాజశేఖర్,బానోత్ విజయభాయ్,వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు,మాజీ ఎంపీపీ గోసు మధు,మూడ్.సిద్దు నాయక్,మాజీ సర్పంచ్ మూడ్.సురేష్,మాజీ ఎంపీటీసీ సభ్యులు గుండ్ల కోటేశ్వరరావు,జడ మల్లేష్,సురభి వెంకటప్పయ్య,కోసూరి నాగ సైదులు,నరేంద్ర నాయుడు,సవల్ల ముత్తయ్య,మిట్టపల్లి శ్రీను,రంజాన్,హుస్సేన్,యాకూబ్ పాషా,సలీం,అన్వర్,రామ్మూర్తి,గోపి తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి!






**వైరాసూర్యమేజర్ న్యూస్:**
వైరా ఠాగూర్ విద్యా సంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 12న జరపబడుతుందని, భారతదేశ అవనత్యంని, సనాతన ధర్మాన్ని, ప్రపంచ నలుమూలల సాటిచెప్పిన మహానీయుడని, ఓటమి అనేది నిరంతరం శ్రమించే శ్రామికులను చూసి భయపడుతుందని, పవిత్రంగా ఉండటం, ఇతరులకు మంచి చేయడమే మతాలయొక్క సారాంశం అని స్వామి వివేకానంద చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థలు చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, ఎన్.ఎస్.ఎస్ పి.ఓ లింగారావు, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, మరియు అధ్యాపకులు వేణు, మజీద్, చైతన్య,లత, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎం. ప్రసాద్‌కు ఘన సన్మానము



**వైరాసూర్యమేజర్ న్యూస్:–**
విద్యుత్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నిక అయినందుకు గాను. విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఎం ప్రసాద్ ని వారి స్వగ్రామము కొండకకొడిమ. గ్రామములో ఘనముగా సన్మానించినారు, పెద్దలు బంధుమిత్రులు, ఉన్నారు ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంత మంచి మనిషిగా పేరు పొంది అనేక కార్యక్రమాలలో పాల్గొంటూ, యువతను చదువు ఉద్యోగాల వైపు నడిపిస్తూ గ్రామంలో అనేక కార్యక్రమాలలో పాల్గొంటూ, కొండకొడిమ గ్రామంలో చిన్న ఉద్యోగంలో ప్రారంభమైన జీవితం అంచలంచెలుగా ఎదిగి వివిధ శ్రేణులలో పదోన్నతులు పొంది ప్రస్తుతం జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గాను, విద్యుత్ శాఖలో లో యూనియన్ లో చిన్న స్థాయిలో పదవులు చేసి ఇప్పుడు రాష్ట్ర స్థాయి నాయకులు గా ఎదిగినందుకుగాను వీరిని సన్మానం చేసి అభినందనలు తెలియజేసినారు. వీరిలో మాచర్ల రమేష్, దార ప్రసాద్, దార యాకోబు చల్ల జ్యోజి దార. రాధ ఆనందరావు చల్ల దానయ్య పంతులు ఇజ్రాయిల్ , జయరాజు, బాయ ఎంకటి, అంతోటి జయరాజు, యస్ వి,మహిళలు వారి సోదరుడు ముత్తమా ల,ప్రకాశరావు వారి సతీమణి , టీచర్ స్వర్ణ ,వారి సోదరి లివసంత ,తల్లిగారైన సరోజిని పంతుమ్మగ లుఉన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే మట్ట కుమార్తెల జన్మదిన సంబరాలు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల ముద్దుల కుమార్తె లు చి " విపంచి, చి" విరాజీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, కుటుంబ సభ్యులు, ఆత్మీయులు సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుక నిర్వహించినారు.

# న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నవ వసంతాల వేడుక





వైరాసూర్యమేజర్ న్యూస్‌:: న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో తొమ్మిదొవ వార్షికోత్సవ దినోత్సవంను కాళోజి అవార్డు గ్రహీత, సాహితీవేత్త, కవి, విమర్శకులు, డా. రావులపాటి సీతారం మరియు ఏసీపీ రెహ్మాన్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అతిధులను ఆకట్టుకున్నాయి. ప్రైమరీ విద్యార్థులు ప్రదర్శించిన పరమానందయ్య శిష్యుల కథ మంచి హాస్యాన్ని పండించింది. నీతిని పాదుపు చేయాలనీ లేకుంటే భావి తరాల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి, పాత తరానికి, కొత్త తరానికి మధ్య వచ్చిన మార్పులు ఎలా ఉన్నాయో స్కిట్స్ ద్వారా ప్రదర్శించిన తీరు ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డా.పి. భూమేష్ రావు గారు, డైరెక్టర్స్ డా. కాపా మురళీకృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్ గార్లు మాట్లాడుతూ న్యూ లిటిల్ ఫ్లవర్ ప్రారంభమై నేటికి తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకొని పదవ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భం. ఈ క్రమంలో తలిదండ్రులు, మిత్రులు, శ్రేయోభిలాషులు చూపించిన ఆదర అభిమానాలు సహాయ సహకారాలు మరువలేనటువంటివి అదే విధంగా పిల్లలను అన్ని రంగాలలో ప్రతిభ కనబర్చే విధంగా అకాడమిక్ ప్రోగ్రామ్ ను ప్రణాళికా బద్ధంగా ముందుకు తీసుకెళ్తూ మెరుగైన ఫలితాలను సాధిస్తున్నాము. పదవ తరగతి ఫలితాల్లోనూ మరియు ఎన్ టి ఏ(నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నిర్వహించే MAINS, NEET మరియు EAPCET ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించి ది బెస్ట్ ఇంజనీరింగ్ కాలేజీలకు పంపడం జరిగింది, ఇదే క్రమంల ఎన్సిసి కూడా ప్రత్యేకమైన ప్రాధాన్యతను ఇవ్వటం తో విద్యార్థులు విద్యా మరియు ఉద్యోగ రంగాల్లో మరింత ముందుకు వెళ్ళే విధంగా ప్రోత్సహి స్తున్నాము అని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టువంటి కాళోజి అవార్డు గ్రహీత, సాహితీవేత్త, కవి, విమర్శకులు, డా. రావులపాటి సీతారం మాట్లాడుతూ వైరా పట్టణానికి దూరంగా కాలుష్య రహితంగా ఆహ్లాదకరమైన, విశాలమైన ప్రాంగణ వాతావరణంలో రూపుదిద్దుకున్నటువంటి ఈ పాఠశాల చుట్టూ పచ్చని చెట్లతో హరిత పాఠశాలగా రూపాంతరం చెందింది అనిఅందుకు కృషి చేసినటువంటి పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలతో నైతిక విలువలను పాటిస్తూ క్రమశిక్షణ, పట్టుదలగా ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని మాట్లాడారు. విద్యార్థుల తల్లి తండ్రుల కోరిక మేరకు జూనియర్ కాలేజ్ ని ప్రారంభించి తొలి అడుగే బలంగా ఉండాలన్నట్లుగానే ముగ్గుర్ని డాక్టర్స్ గా తీర్చిదిద్దటం మ లో 63 మంది విద్యార్థులకు గాను 56 మంది విద్యార్థులు అర్హత సాధించి మంచి ఇంజనీరింగ్ కళాశాలలకు వెళ్ళటం అనేది నిజంగా అభినందనీయం అని దీనికి పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు మంచి ఫలితాల కోసం ఎంత పట్టుదలగా ఉన్నారో అర్థమౌతున్నదని, ఇది ఇలాగే కొనసాగాలని విద్యార్థుల భవిష్యత్తుకు భరోసాగ ఈ పాఠశాల ఉండాలని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసినటువంటి అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎం ఏ రెహ్మాన్ మాట్లాడుతూ వైరా డివిజన్ లో న్యూ లిటిల్ ఫ్లవర్ ప్రారంభించి తొమ్మిది వసంతాల కాలంలోనే లిటిల్ ఫ్లవర్ స్పోకెన్ ఇంగ్లీష్ కి అధిక ప్రాధాన్యతను ఇస్తూ, లైఫ్ స్కిల్స్ కి పెద్ద పీఠ వేసి విద్యార్థుల భవితకు భరోసా ఇస్తున్నారని మాట్లాడుతూ, పిల్లలకు ఒత్తిడి లేని విద్యను అందిస్తూ, తల్లి తండ్రులు కూడా మార్కుల కోసం కాకుండా విజ్ఞానం కోసం పిల్లలను పాఠశాలకు పంపాలని సూచించారు. అదేవిధంగా క్రమశిక్షణలో గాని పది ఫలితాలలో గాని ముఖ్యంగా దేశ వ్యాప్తంగా నిర్వహిం జి మెయిన్స్ నెట్ లాంటి ఫలితాలలో అద్భుతాలు సృష్టించడం న్యూ లిటిల్ ఫ్లవర్ కే సాధ్యం అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి కాళోజి అవార్డు గ్రహీత, సాహితీవేత్త, కవి, విమర్శకులు, డా. రావులపాటి సీతారం అతిథిగా విచ్చేసినటువంటి అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎంఏ రెహ్మాన్ గారు మరియు పాఠశాల కరస్పాండెంట్ డా.పి. భూమేష్ రావు, డైరెక్టర్స్ డా.కాపా మురళీకృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్, ప్రిన్సిపాల్ షాజీ మాథ్యూ, ఏ.ఓ నరసింహారావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులువిద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కళ్ళకు కట్టినట్లుగా సంక్రాంతి ప్రదర్శనలు

**– సనాతన సంక్రాంతి వైభవాన్ని చాటిన వేడుకలు.**

**– విశ్వశాంతి లో కన్నుల పండుగగా సంక్రాంతి వేడుకలు.**





సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: మందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా శని వారం విశ్వశాంతి విద్యాలయంలో నిర్వహించిన వేడుకలు కళ్ళకు కట్టి నట్లుగా ఆకట్టుకున్నాయి. అద్యంతం కన్నుల పండుగా జరిగిన ఈ వేడుకలు సంక్రాంతి సనాతన సంస్కృతిని, సాంప్రదాయాన్ని చాటి చెప్పాయి. సాంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థులు రంగవల్లులు, బొమ్మల కొలువు ,భోగి పళ్ళు, తోరణాలు ,బంతిపూలతో, పాఠశాల ప్రాంగణాన్ని అలంకరించారు. సంక్రాంతి పండుగకు వచ్చే హరిదాసు, జంగం దేవర, సోదిమ్మ, పిట్టలదొర తదితర వేషధారణలో ఆద్యాంతం ఆకట్టుకున్నారు. నెత్తిపై అక్షయపాత్ర పెట్టుకొని హరిలో రంగ హరి అనే పాటలు పాడుతూ హరిదాసు, సోది చెప్తానమ్మా సోది అంటూ సోదమ్మ, కోతల రాయుడు గా పిట్టలదొర , అయ్యా వారికి దండం పెట్టు అమ్మ వారికి దండం పెట్టు అంటూ గంగిరెద్దులు, సన్నాయి మేళంతో గూడు బసవన్నల నృత్యం, జంగం దేవర తదితర వేషధారణలు అద్యంతం ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులకు భోగి పండ్లు పోసి వారి దోషాలు తొలగిపోవాలని, వారు వృద్ధిలోకి రావాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. చిన్నపిల్లల ఆనందం కొరకు పలు రకాల బొమ్మలతో బొమ్మల కొలువు నిర్వహించారు. పొంగలి తయారుచేసి సూర్య భగవానుడికి కృతజ్ఞత తెలుపుతూ నైవేద్యం సమర్పించారు. భోగి మంటలు చుట్టూ తిరుగుతూ చిన్నారులు కోలాటం నృత్యం చేశారు . గాలిపటాలతో సందడి చేశారు. గంగిరెద్దులను ఆడించిన అనంతరం వాటికి కృతజ్ఞతగా ధాన్యం ఆహారంగా అందించి పూజలు చేశారు. అలంకరణ చేసిన గంగిరెద్దుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణ. రెడ్డి కోడి కోడిపుంజులు, వాటి పౌరుషాన్ని, ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో విద్యాలయం యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

**– 26 నుంచి నాలుగు హామీలు అమలు కాబోతున్నాయి**

**–పాతవి అలాగే.. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తాం**

**–తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం, సూర్య బ్యూరో: పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఖమ్మం, పాలేరు మీడియా ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం పూర్తి అయిందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు, గ్రామ పెద్దలు నిర్ణయం మేరకే అర్హులను గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాని వారు ఎవరో రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దని పేదలకు సూచించారు. మరో పదిహేను రోజుల్లో అంటే ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూసేందుకు ఇచ్చిన మాట ప్రకారం మరో నాలుగు హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. భూమి లేని రైతు కూలీలకు రెండు విడతలుగా ఏడాదికి రూ. 12వేలు ఇచ్చే కార్యక్రమం, భూమి ఉండి సాగు చేసుకునే ప్రతి రైతుకు ఎకరాకు ఏడాదికి రూ. 12 వేలు, అర్హులైన ప్రతి పేదవాడి కుటుంబానికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియతో పాటు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5లక్షలు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి న్యాయం చేకూరే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అర్హులైన పేదలకు తెల్ల రేషన్ కార్డులను అందజేస్తామన్నారు. ఎన్ని లక్షల రేషన్ కార్డులు అవసరమైనా ఇవ్వడానికి వెనుకాడేది లేదన్నారు. గతంలో వున్న రేషన్ కార్డులకు అదనంగా ఈ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పాత కార్డులు అదే విధంగా ఉంటాయన్నారు. అలాగే, రైతు భరోసా క్రింద ఏడాదికి ఎకరానికి రూ.12 వేలు ఇచ్చే పథకాన్ని కూడా అదే రోజు ప్రారంభిస్తామన్నారు. భూమి లేని నిరు పెద కుటుంబాలకు ఇందిరమ్మ భరోసా క్రింద ఏడాదికి రూ. 12 వేలు అందజేస్తామని పేర్కొన్నారు. స్వంత భూమి లేకుండా, 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులకు వెళ్ళిన కుటుంబాలను ఈ పథకానికి అర్హులుగా ప్రకటిస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళ పథకానికి కూడా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26 నే శ్రీకారం చూడతామన్నారు. ప్రజా పాలనలో ఇళ్ళ కోసం కోటీ 15 లక్షల దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 72 లక్షల దరఖాస్తులకు సంబంధించిన వివరాలను సేకరించామని తెలిపారు. వీటి నుండి అర్హులను ఎంపిక చేసి, వారి పేర్లను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభలు పెట్టి ప్రకటిస్తామని చెప్పారు. మిగిలిన3 పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాను కూడా ఇలాగే గ్రామ సభల్లో వెల్లడిస్తామన్నారు. ఈ పథకాల అమలులో భాగంగా ఈ నెల 15 లోగా అన్ని జిల్లాల్లో ఆయా జిల్లాల ఇంచార్జి మంత్రులు, సమబంధిత అధికార్లతో సమావేశాలు నిర్వహిస్తారని,16 నుండి అర్హులను గుర్తిస్తామని తెలిపారు. తాను ఇన్చార్జిగా ఉన్న వరంగల్లో ఆదివారం సమావేశం ఏర్పాటు చేస్తున్నానని , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సమావేశం ఉంటుందన్నారు. విచారణ జరప కుండా తమ ప్రభుత్వం తొందర పడి ఎవరినీ అరెస్ట్ చేయబోదని మాజీ మంత్రి కేటీఆర్ ను ప్రస్తావిస్తూ పొంగులేటి సమాధానం ఇచ్చారు. ఇకపై గ్రామాల్లోనే రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందని మంత్రి తెలిపారు. మున్న జరిగిన క్యాబినెట్ మీటింగులోనే ఈ మేరకు నిర్ణయం తీసుకోవాల్సి వుందని, కానీ కొన్ని కారణాల వల్ల అది జరగలేదనీ , వచ్చే క్యాబినేట్ మీటింగులో ఖచ్చితంగా ఈ నిర్ణయం తీసుకుంటామన్నారు. మీడియా సమావేశంలో పార్టీ నేతలు స్వర్ణ కుమారి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: DEO

**-ఘనంగా శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ 30వ వార్షికోత్సవం**











**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా విద్య శాఖ అధికారి సోమ శేఖర శర్మ అన్నారు.శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల 30వ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు. ముందుగా స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిషిత శర్మ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ దుస్తులు ధరించి జానపద కళా రూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు విద్యార్థులతో పాటు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారు పాఠశాల ఆవరణలో ఆహ్లాదంగా గడిపారు.కార్యక్రమానికి ముఖ్యతిధిగా హాజరైన జిల్లా విద్య శాఖ అధికారి (DEO) మాట్లాడ



ుతూ......ఉత్తమ విద్య విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివి పాఠశాలకు,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు.స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిషిత శర్మ మాట్లాడుతూ..విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు



నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యమైయేలా వారి జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని అన్నారు. పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా జీవితంలో ఎదురయ్యే పరీక్షలను ఎదుర్కొనేలా సిద్ధం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్, RI కామరాజు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జనవరి11)మండల కేంద్రంలోని పోలీసుల ఆధ్వర్యంలో శనివారం రోడ్డు ప్రమాదాల నివారణకు సూచికలను ఏర్పాటు చేశారు. గ్రామ కూడళ్లలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం ఆధ్వర్యంలో పోలీసులు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు చేయవల్సిన ప్రథమ చికిత్స పై డెమో ప్రదర్శించారు. మండల పరిధిలోని రోడ్ల మూల మలుపులు,డివైడర్ల వద్ద రేడియం స్టిక్కర్లను అంటిస్తున్నట్లు ఎస్సై రాజారాం తెలిపారు.అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపటం వంటివి ప్రమాదాలకు మూలమన్నారు. ప్రమాదాలను నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ధారావత్ సాంక్రియ చురుకైన కార్యకర్త..

**-నివాళ్లు అర్పించిన సీపీఐ(ఎం) నాయకుడు..భూక్యా వీరభద్రం**



**కారేపల్లి:సూర్య మేజర్ న్యూస్-** కారేపల్లి మండలం చీమలపాడు ప్రాంతంలో సీపీఐ(ఎం) అభివృద్ధికి పాటుపడిన చురుకైన కార్యకర్త దారావత్ సాంక్రియ అని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శనివారం పాటిమీదిగుంపులో దారావత్ సాంక్రియ సంస్మరణ కార్యక్రమంలో జరిగింది. మృతుడు సాంక్రియ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.కుటుంబ సభ్యులు దారావత్ చక్రవర్తి, సంతు, సైదులు ను పరామర్శించారు. ఈసంధర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేసిన అమరుల త్యాగాలు మరువలేనివన్నారు.సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే పోడుకు హక్కులు, పంటలకు మద్దతు ధరకు కొనుగోలు, ఉపాధీ హామీ పని వంటి పథకాలు సాధించుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర,నాయకులు వజ్జా రామారావు, ధనమ్మ,పుల్లయ్య, ఎరిపోతుల భద్రయ్య,గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌నాయక్, వీరసామ్మట,దారావత్ సైదులునాయక్,దారావత్ బుజ్జి, సర్వయ్య,దారావత్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

# అర్హులందరికి ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ....

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-జనవరి 26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు**

**-వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం వర్తించేలా చర్యలు**

**-20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమి లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

**-ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడీఓ, మండల పంచాయతీ అధికారి, మండల వ్యవసాయ అధికారి ఈ పథకాల అమలుకు బాధ్యత వహించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులలో అనవసర అపోహలు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఇల్లు లేదా కాలనీలుగా మారిన భూములు, రియల్ ఎస్టేట్ లేఔట్, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాములకు , మైనింగ్ కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుకూలంగా లేని భూములను జాబితా నుంచి తొలగించి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అమలు చేయాలని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని, గ్రామ సభలో జాబితాపై ఏవైనా అభ్యంతరాలు వస్తే ఎంపిడీఓ 10 రోజులలోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో, పట్టణాలలో మున్సిపల్ కమీషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి విడత క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, ఈ జాబితాను అధికారులు జనవరి 15 లోగా ధ్రువీకరించి జనవరి 20 లోపు అభ్యంతరాలను స్వీకరించి జాబితా అందజేయాలని, గ్రామ/ వార్డు సభలను జనవరి 24 లోపు నిర్వహించి వ్యక్తిగత మంజూరు ఉత్తర్వులు జనవరి 26 నుంచి జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఆ వివరాలను జిల్లా ఇంచార్జి మంత్రికి అందించాలని, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది మంత్రి పరిగణ ప్రకారం నిర్ణయం తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గులతో పేదల బ్రతుకులలో కాంతిని నింపాలి

## – వ్యవసాయ కార్మిక సంఘం,ఐద్వా,టాగ్స్ సంఘాల నేతల పిలుపు







**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–**
సంక్రాంత్రి పండగ ముగ్గులతో పేదల బ్రతుకులలో కాంతిని నింపాలని వ్యవసాయ కార్మిక సంఘం,ఐద్వా,టాగ్స్ సంఘాల నేతలు ఆకాంక్షించారు. శనివారం వ్యవసాయ కార్మిక మహిళా సంఘం, ఐద్వా,ఆదివాసి గిరిజన మహిళా సంఘాల ఆధ్వర్యంలోఇల్లందు మండలంలోని ఇందిరానగర్ గ్రామపంచాయతీ స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్,సిఐటియు జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, ఖానాపురం హవేలీ మాజీ సర్పంచ్ కొడెం తార మాటాడుతూ పండిన పంటను ఇంటికి చేర్చి సంతోషంగా సంక్రాతి సంబురాలను జరుపుకునే పరిస్థితి లేదన్నారు. రైతుల, పేదల బ్రతుకులలో పాలకులు అవలంబిస్తున్న విధానాల ఫలితంగా వారు పండుగను సంతోషంగా జరుపుకోలేని పరిస్థితిలో ఉన్నారని,సంక్రాంతి ముగ్గుల ద్వారా మహిళా మణులు పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై పై చైతన్యయుతంగా పోరాటలు నిర్వహించి పేదలు బతుకులలో కాంతిని నింపాలని వారు కోరారు. వ్యవసాయ పనులకు వెళ్లే మహిళలకు పనులు దొరకకపోవడం ఫలితంగా పండగలకు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనికి ప్రధాన కారణం పాలకుల విధానాలే అని అన్నారు. ఒకవైపు వ్యవసాయ పనులు దొరకక మరోవైపు ఉపాధి హామీ పథకం అమలుగాక దిక్కుతోచని పరిస్థితిలో నిరుపేదలు బతుకుతున్నారని, తిండైనా పెట్టండి పనైనా చూపండి అని డిమాండ్ చేస్తున్న గాని పాలకులు పట్టించుకోకుండా ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తున్నారని అన్నారు. పేదల బతుకులు మారాలంటే ఉద్యమాలే శరణ్యమని ఎన్నికల ముందు మహిళకు ఇచ్చిన హామీలను నెరవేరే విధంగా మహిళలు సమిష్టిగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి అంటే పేదల బతుకులు లో కాంతి నింపే విధంగా ఉండాలని అందకోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘం, మహిళా సంఘం, ఆదివాసి గిరిజన సంఘలా పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇంద్రనగర్ గ్రామపంచాయతీ స్థాయి ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతిని లక్ష్మీప్రసన్న, ద్వితీయ బహుమతిని సిరిప్రియ, తృతీయ బహుమతిని సింధు గెలుపొందారు.వారితోపాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్నవారందరికీ సంఘాల నాయకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, కెవిపిఎస్ మండల కార్యదర్శి మన్నెం మోహన్ రావు, ఆదివాసి గిరిజన సంఘ నాయకులు వజ్జా సురేష్,మండల కార్యదర్శి కోడెంబోస్, మహిళా సంఘం నాయకులు ఎండి జైబున్నిసా, సోమ సుజాత, తాండ్ర కాంతమ్మ, కడారి వెంకటమ్మ,బాయమ్మ, పుష్ప, లావణ్య సిఐటియు నాయకుల ఎండి అబ్బాస్, సోమకృష్ణ, శ్యాంసుందర్, ముగ్గుల పోటీ న్యాయ నిర్ణయితులుగా అన్నపూర్ణ, నీలిమా లు పాల్గొన్నారు.

# అమ్మకు వందనం....

# విధేయత చాటుకున్న మడుపల్లి భాస్కర్....

## –భట్టి విక్రమార్క దంపతుల ఫోటోలతో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ అందజేత.....

**చింతకాని సూర్య మెజర్ న్యూస్:–**
మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దంపతులకు అత్యంత సన్నిహితుడిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం ఎటువంటి లాభాపేక్ష లేకుండా కష్టపడుతూ మండల ప్రజలకు తలలో నాలుకలా ఉండే మడుపల్లి భాస్కర్ మరోసారి తన విధేయతను చాటుకున్నారు.భట్టి విక్రమార్క దంపతులకు అత్యంత సన్నిహితుడైన భాస్కర్ తన అభిమానాన్ని చాటుకున్నారు. తన అభిమాన నాయకుడు భట్టి విక్రమార్క దంపుతుల ఫోటోలతో తన సొంత ఖర్చులతో ముద్రించిన 4000 నూతన సంవత్సర క్యాలెండర్లను ముద్రి ంచి తమ అభిమాన నాయకుల చేత



ఆవిష్కరించారు. అట్టి క్యాలెండర్ లను అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్కకు ఆళ్ళపాడు గ్రామంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మల్లు నందిని మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల కాలంగా పార్టీకి తమ కుటుంబానికి విధేయుడుగా ఉంటూ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోని కార్యకర్తలతో కలుపుగోలుగా ఉంటూ పార్టీ పట్ల తమ కుటుంబం పట్ల అభి మానాన్ని చాటుకున్న మడుపల్లి భాస్కర్ గౌడ్ కు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.

# బాలాజీ హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

**కల్లూరు జనవరి11(సూర్య న్యూస్)**
తెలుగు పర్వదినాలలో అతి పెద్ద పండుగ అయిన సం( కాంతి పండుగ సందర్భంగా కల్లూరు లోని బాలాజీ హై స్కూల్ నందు ముందస్తుగా విద్యార్థిని విద్యార్థుల చేత సాంప్రదాయ పద్ధతిలో అందమైన



రంగు వల్లిలు, హరి దాస్ వేషధారణ, బొమ్మల కొలువు, భోగి మంటలు, చిన్నా రులకు భోగి పళ్ళు పోయటం, తదితర కార్యక్రమాల నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ ప్రాముఖ్యతను హై స్కూల్ కరస్పాం డెంట్ వల సాల బాలాజీ విద్యార్థిని విద్యార్థులకు, తెలియజేశారు. కార్యక్రమంలో సంప్రదాయ దుస్తులను విద్యార్థులు, ధరించి అలరించారు. కార్యక్రమంలో హెచ్ఎం కే నరేంద్ర కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి

## –నివాళులర్పించిన బిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–**



భద్రాచలం పట్టణంలోని ఐటిడిఏ రోడ్ లో భద్రాచలం వడ్డెర కార్మిక సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న 207 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ పూలు చల్లి నివాళులర్పించారు.అనంతరం వడ్డెర కార్మిక సోదరులకు వడ్డెర ఓబన్న జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ కలిసికట్టుగా ఐక్యంగా ఉండి ప్రభుత్వాల నుంచి వచ్చే రాయితీలు పొందాలని. హక్కులు సాధించాలన్నారు..దేశ స్వతంత్ర పోరాటంలో వడ్డెర ఓబన్న పాత్ర చాలా గణనీయమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల నాయకులు అయినాల రామకృష్ణ,బద్ది బాబి, వడ్డెర కార్మిక సంఘం నాయకులు గుంజా చెన్నకేశవ, గుంజ లక్ష్మణ్ బాబు,సాయి, రామకృష్ణ, మల్లయ్య తదితరులు ఉన్నారు

# బాలాజీ ఆలయంలో కుడార్ై ఉత్సవం..

**అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)–**



మండల కేంద్రంలోని ప్రముఖ వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధను ర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగు తున్నాయి. ఆ ఉత్సవాల్లో భాగంగా శనివారం కుడారై ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు స్వామివారికి ప్రత్యేకమైన ప్రసాదం ఏర్పాటు చేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం కుడారై ఉత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర ్భంగా ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ మాట్లాడుతూ నెల రోజులపాటు ఆలయంలో జరిగే ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా కుడారై ఉత్సవం ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 14వ తేదీ న గోదాదేవి రంగనాథుల కళ్యాణం అత్యంత వైభవంగా జరుగుతుందని, స్వామివారి కళ్యాణంలో కన్యాదాతలుగా పాల్గొనదలచిన భక్తులు ఆలయ సిబ్బంది 8008184555, 9959108107 సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.

# వివేకనంద జ్ఞానవేదిక ఆధ్వర్యంలో మున్సిఫ్ కోర్టులో చట్టాల పోస్టర్ల ఆవిష్కరణ

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–**




వివేకానంద జ్ఞాన వేదిక అఖిలా భారతీయ అధివక్త పరిషత్ అనుబంధ సంస్థ న్యాయవాది పరిషత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం 2023 సివిల్ ప్రొసీజర్ కోడ్, 1908 స్పెసిఫిక్ రిలీఫ్ యాక్ట్ 1963, తదితర చట్టాల ను తెలిపే పోస్టర్లను ఇల్లందు జ్యుడీషియల్ మున్సిఫ్ కోర్టు ఆవరణలో శనివారం సామాజికవేత్త, సంఘసంస్కర్త, రాష్ట్ర ఉత్తమ పారా లీగల్ వాలంటీర్, గాయత్రి పరివార్ డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12న వివేకానంద జయంతి సందర్భంగా న్యాయవాదుల దినోత్సవం జరుపుకోవాలని డాక్టర్ సతీష్ కండెల్వాల్ కోరారు. కోర్టు ఆవరణలో ఆవిష్కరించిన చట్టాలను కక్షిదారులకు ఎంతగానో ఉపయోగపడు తుందని,ప్రజా సమస్య కేసుల పరిష్కారం జరుగుతుందని, ప్రజలందరికీ న్యాయ సేవ చట్టాలపై అవగాహన కలుగుతుందని ఆయన అన్నారు.

# అమర్‌సింగ్‌కు నివాళ్లు ఆర్పించిన కాంగ్రెస్ కార్యకర్తలు..

**-మాజీ సర్పంచ్ భద్రిని పరామర్శ నాయకులు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి11)మండలం దుబ్బతండా మాజీ సర్పంత్ బానోత్ భద్రి భర్త అమర్‌సింగ్ సంస్మరణ కార్యక్రమం శనివారం కారేపల్లిలో జరిగింది.ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు హాజరై అమర్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు.మాజీ సర్పంచ్ భద్రి, వారి కుమారులు సంతోష్,గోపాలకృష్ణ లను పరామర్శించి సాను భూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో కారేపల్లి, కామేపల్లి సొసైటీ చెర్మన్లు దుగ్గినేని శ్రీనివాసరావు, వీరభద్రం, వైరా ఎమ్మెల్యే కుమారుడు మాలోత్ విఘ్నేష్,కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల,బానోత్ రాంమూర్తి,



గుగులోత్ శ్రీను,ఇమ్మడి తిరుపతిరావు, దారావత్ భద్రునాయక్, గద్దం వెంకటేశ్వర్లు,బానోత్ రుప్లానాయక్,అడ్డగోడ ఐలయ్య, బానోత్ దేవ్లానాయక్,పెద్దబోయిన ఉమాశంకర్, ఎండీ.యాకూబ్అలీ,బానోత్ హీరాలాల్, కుర్సం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర గౌరవ శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మన గ్రామపంచాయతీ ఉద్యోగులను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే గ్రామపంచాయతీ ఉద్యోగులకు కూడా ప్రతి నెల ఒకటవ తారీఖు వరకు వేతనము ఇచ్చుటకు పంచాయతీరాజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినందుకు కామేపల్లి రాజీవ్ గాంధీ చౌరస్తాలో ముఖ్యమంత్రి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులుమేకల మల్లికార్జున రావు. ప్రధాన కార్యదర్శి శీలపాక శేషయ్య. నాయకులు రమేష్ నాయక్ . నాగపురి వంశీ. ఏపూరి ఉపేందర్. బోడ వెంకటేష్. తిలక్. రాంబాబు. లక్ష్మణ్. అనంత రాములు. ఇసాక్. చందర్. పాషా తదితరులు పాల్గొన్నారు.

# మారెడ్డి వెంకట నర్సయ్యకు కన్నీటి వీడ్కోలు

**-మేనమామ పాడెమోసిన మాజీ ఎంపీ నామ సోదరులు**

**-అంతిమ యాత్రలో పాల్గొన్న జిల్లా ప్రముఖులు**

**-శాస్త్రోక్తంగా అంతిమ సంస్కారాలు నిర్వహించిన మారెడ్డి సోదరులు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



తమ మేనమామ మారెడ్డి వెంకట నరసయ్య అంతిమయాత్రలో పాడే మోసి, దహన సంస్కారాలలో పాల్గొని మాజీ ఎంపీ నామ సోదరులు తమ రక్త సంబంధానికి ఉన్న విలువను చాటుకున్నారు. ఖమ్మం నగరానికి చెందిన మారెడ్డి వెంకట నరసయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎంపీ, బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత నామ నాగేశ్వరరావు మాతృమూర్తికి స్వయనా సోదరుడైన వెంకట నరసయ్య మృతి చెందారన్న వార్త తెలుసుకొని ఖమ్మం నగరం లోని బ్యాంక్ కాలనీ నందు వారి స్వగృహంలో వెంకట నరసయ్య పార్థివదేహాన్ని మాజీ ఎంపీ నామ సోదరులు వారి కుటుంబ సభ్యులు సందర్శించి పూలమాలలు వేసి కన్నీటి వీడ్కోలు పలికారు. మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, ఆయన సతీమణి చిన్నమ్మ, వారి కుమారుడు భవ్యతేజ, కోడలు, నామ సోదరుడు నామ రామారావు వారి కుమారుడు సాయిరాం, సోదరులు సీతయ్య, కృష్ణయ్య, సోదరిమణులు ధనమ్మ వారి కుమారుడు శ్రీను, తులసమ్మ వారి కుటుంబ సభ్యులతో సహా విచ్చేసి వారి ఆత్మీయ బంధువుకు కడసారి వీడ్కోలు పలికారు. కాగా నామ, ఆయన సోదరులు వారి మేనమామతో వారికి ఉన్న అనుబంధాన్ని గత కాలపు జ్ఞాపకాలను గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. మారెడ్డి వెంకట నరసయ్య మృతి చెందారని తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన రాజకీయ, సామాజిక సంఘాల ప్రముఖులు, శ్రేయోభిలాషులు శనివారం ఉదయం వెంకట నరసయ్య గారి నివాసానికి చేరుకొని ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మారెడ్డి వెంకటనర్సయ్య ముగ్గురు కుమారులు... మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావు, వీరయ్య వారి తండ్రి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. నివాళులు అర్పించిన వారిలో ఎమ్మెల్సీ బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు,మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం నగర మేయర్ పూలుకొల్లు నీరజ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, బిఆర్ఎస్ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, డిసిసిబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, కార్పోరేటర్ దండా జ్యోతి రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, బిఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, చింతకాని మండల మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ మోతుకూరి సుధాకర్, మాజీ సర్పంచ్ మెంటెం రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, గోడ్డేటి మాధవరావు,టిడిపి జిల్లా సీనియర్ నాయకులు కేతినేని హరీష్, తిరుమలాయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, తన్నీరు రవి, బత్తుల శ్రీను, మోతుకూరి శ్రీను, సామినేని శేషగిరిరావు, యువజన నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్‌లో సిసి రోడ్డుకు శంకుస్థాపన.....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



ప్రజా ప్రభుత్వం ఏర్పడినాటి నుండి మండలంలో అభివృద్ధి పరుగులు పెడుతుంది. ఎంతో కాలంగా అభివృద్ధికి నోచుకోని గ్రామాలు కొత్త శోభను సంతరించుకుంటున్నాయి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో మండలంలోని గ్రామాలలో బీటీ రోడ్లు సిసి రోడ్లు ఎన్నడూ లేని విధంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. చింతకాని మండలం పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో సుమారు 14 లక్షల వ్యయంతో సిసి రోడ్ల కు కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్ ఇనుకుళ్ళ సూరారెడ్డి లు శంకుస్థాపన చేశారు. వీరు మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామాలలో ప్రతి వీధుని బట్టి విక్రమార్క సహాయంతో సిమెంట్ రోడ్లుగా మారుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంధిల నాగార్జున మైనార్టీ నాయకులు పాషా పందిళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం కూరపాటి రామ్మోహన్ రాజు వంగూరి రమేష్ పెనుగొండ వెంకన్న పప్పుల రామారావు గోగుల శ్రీనివాసరావు కోసూరు వీరబాబు తునికిపాటి పూర్ణచంద్రరావు ఎస్ కే కాశీం సాహెబ్ ఎస్.కె మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడన్నలకు కాటమయ్య కిట్ల పంపిణీ.....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా చింతకాని మండలం వచ్చిన సందర్భంలో గౌడన్నలు ఎదుర్కొంటున్న సమస్యలను భట్టి విక్రమార్కకి స్వయంగా విన్నవించుకోగా స్పందించిన భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యాప్తంగా కల్లుగీత కార్మికులకు రక్షణ నిమిత్తం కాటమయ్య కిట్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగా శనివారం మండలంలోని చింతకాని రేపల్లెవాడ లచ్చగూడెం గ్రామాలలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య కిట్లను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ ఎక్సైజ్ ఎస్ఐ కే సాయిబాబు ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కాటమయ్య కిట్ల కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు మరియు బీసీ వెల్ఫేర్ మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారావు చింతకాని మండలం మైనార్టీ అధ్యక్షులు షేక్ పాషా చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు మజీద్ అధిక సంఖ్యలో గౌడన్నలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన పరికపల్లి.శ్రీను

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను పెద్దమునగాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ పరికపల్లి.శ్రీనివాసరావు ఆయనను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.హైద్రాబాద్ లోని తన ఛాంబర్ లో కలిసిన పరికపల్లి.శ్రీనివాసరావు గౌడ్ సంఘం సమస్యలపై,గ్రామ రాజకీయాల పరిస్థితి గురించి వివరించినట్లు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షులు ని కలిసిన వారిలో ఉత్కూరు.రంజిత్ ఉన్నారు.

# వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తితో ఎదగాలి



**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**

వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తితో యువత ఎదగాలని అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రాయల రమణయ్య అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు , రేనాటి వీరుడు వడ్డే ఓబన్న 218 జయంతి వేడుకలు జాస్తిపల్లి వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబన్న చిత్రపటానికి పూలవ ాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయల రమణయ్య మాట్లాడుతూ హక్కుల సాధనకు వడ్డెరలు అందరూ ఐక్యమత్యంతో పోం ాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయల భాస్కరరావు ,వేముల వెంకటనారాయణ, దేవల రామకృష్ణ, బత్తుల కోటయ్య ,బండారి ఎల్లయ్య, చల్ల రవి ,చల్ల ఉపేందర్ పాల్గొన్నారు.

# మాదిగ జేఏసీ కరపత్రం ఆవిష్కరణ

**-ఫిబ్రవరి 2న జరిగే మాదిగ యువ గర్జన జయప్రదం చేయండి**

**-మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి**

**-మాదిగ జేఏసీ ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షులు రాయల రాంబాబు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదిగ జేఏసీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి,మాదిగ జేఏసీ ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షులు రాయల రాంబాబు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో ఫిబ్రవరి 2న మాదిగ జేఏసీ ఫౌండర్,చైర్మన్ పీడమర్తి రవి ఆధ్వర్యంలో జరిగే యువ గర్జన కరపత్రం ఆవిష్కరణ చేశారు. అనంతరం ఖమ్మం రూరల్ మండల మాదిగ జేఏసీ అధ్యక్షులుగా వడ్ల కొండ బుజంగరావుని,రఘునాధపాలెం మండల మాదిగ జేఏసీ అధ్యక్షులుగా దారమళ్ళ నాగరాజులను నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 2న డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీలో జరిగే మాదిగ విద్యార్థి యువ గర్జన సభను విజయవంతం చేయాలనీ అన్నారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోని ఎస్సి వర్గీకరణ త్వరిత గతిన పూర్తి చేసి మాదిగలకు న్యాయం చెయ్యాలన్నారు.వచ్చే ఎన్నికలో గ్రామ పంచాయతీ మొదలు జెడ్పిటిసి, ఎంపీపీ,కార్పొరేషన్ ఎన్నికలలో మాదిగలకు ప్రతిపక్షం,అధికార పక్షం అవకాశం కల్పించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ మాదిగ జేఏసీ అధ్యక్షులు జిల్లా విజయ్ కుమార్,మాదిగ జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి...

**-సంక్రాంతి ముగ్గులు పోటీల కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నూతలపాటి.....**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**
మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా శ్రీ చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ నూతలపాటి మంగతాయామమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంత వాతావరణంలో మహిళల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ముగ్గుల ఫోటోలు నిర్వహించిన చత్రపతి శివాజీ యూత్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ మహిళలు కుల మతాలకతీతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతి 5016 ద్వితీయ బహుమతి 3016 తృతీయ బహుమతి 1016 లు అందజ ేశారు. విజేతలుగా నిలిచిన మహిళలకు మహిళలకు నూతలపాటి నందమయ్య జ్ఞాపకార్థం నూతలపాటి రమ్య సొంత ఖర్చులతో బహుమతులను కార్యక్రమ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు గ్రామ మాజీ వైస్ చైర్మన్ సారిక వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ చల్లా అచ్చయ్య అనంతసాగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పుష్ప లక్ష్మీకాంతం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గా కడవెండి శ్రీనివాస్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కు అంతర్జాతీయ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గా వాసవియన్ కడవెండి శ్రీనివాస్ ను నియవి ుంచిన సందర్భంగా డిస్ట్రిక్ట్ వి.106 106 ఏ కేబినెట్ జాయింట్ సెక్రటరి వాసవియన్ తెలుకుంట్ల ధనుంజయ్ ఆధ్వర్యం లో వాసవి క్లబ్ శివాలయం స్ట్రీట్ అద్యక్షులు వాసవియన్ సుగ్గుల శ్రీహరి ప్రధాన కార్యదర్శి కోదుమూరు భద్రయ్య,కోశాధికారి వల్లాల యుగంధర్ కడవెండి శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.

## వైరాలో ఘనముగా ఓబన్న జయంతి వేడుకలు




**వైరాసూర్యమేజర్ న్యూస్::-**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు హనుమాన్ బజార్ లో గల మహాలక్ష్మి అమ్మవారి ఆర్చి వద్ద వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలు ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా మున్సిపల్ చైర్మన్ సూతకానికి జైపాల్ హాజరై మాట్లాడుతూ గెరిల్లా పద్ధతుల్లో ఖజానా పై పోరాట వ్యూహాలకు పదును పెట్టి పోరాడిన యోదుడు ఓబులన్న అని కొనియాడారు. సైరా నరసింహారెడ్డి కి జీవితంలో పోరాటంలోనూ మరణంలోనూ వెంట నిలిచిన వీరుడుగా పేరు ప్రఖ్యాతలు గడించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర కోశాధికారి ఓర్సుశ్రీనివాసరావు. మహాలక్ష్మి అమ్మవారి దేవాలయ చైర్మన్ ఓర్సు శ్రీనివాసరావు. తురక చిన్న రాములు. తిరుపతిరావు. కోటి దాసు. ఉప్పు శీను రామకృష్ణ. సురేష్. లింగారావు రాంబాబు. తురక ఆంజనేయులు. వేముల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కొనకంచి మరియమ్మ నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా నాయకులు కొన కంచి శాంతకుమార్ మాతృ మూర్తి మరియమ్మ (70) ఆకస్మికం గా శనివారం మృతి చెందింది.విషయం తెలుసు కున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే.నారాయణరావు, సూరంపల్లి. రామా రావు,కోసూరి.శ్రీను, రాయల. పుల్లయ్య, నల్లమోతు.భద్రయ్య మరియమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మరియమ్మ కుమారుడు శాంతకుమార్ ఎస్సి సెల్ జిల్లా నాయకులు,కోడలు స్వర్ణలత మాజీ ఎంపీటీసీ సభ్యులు, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం బ్యూరో, సూర్య న్యూస్:**
సూర్య దినపత్రిక ఇంగ్లీష్ మాస సంవత్సరం 20 25 క్యాలెండర్ ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ ఆవిష్కరించారు శనివారం ఈ కార్యక్రమం ఖమ్మం లోని శ్రీనగర్ కాలనీలోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్లో నేటి దినపత్రిక "సూర్య" క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది ఈ కార్యక్రమం టీ యు డబ్ల్యు జే ఐ జే యు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు నేటి దినపత్రిక "సూర్య" బ్యూరో ఇంచార్జ్ పసుపులేటి సత్యనారాయణ, టీయూడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, రఘునాధపాలెం రిపోర్టర్ పేరబోయిన పుల్లారావు ,సబ్ ఎడిటర్&బి యం పిట్టల కిరణ్ కెమెరా మెన్ ఎల్ ప్రవీణ్ కుమార్, ఖానాపురం హవేలీ రిపోర్టర్ యోనా, అర్బన్ రిపోర్టర్ ఇనిగండ్ల శ్రీనివాస్, వైరా ఆర్సి అతా ఉల్లా, వైరా రూరల్ రిపోర్టర్ వినోద్ ,కొనిజర్ల మండల రిపోర్టర్ పగడాల మధు, కూసుమంచి రిపోర్టర్ ఇరుగు శ్రీనివాస్, ఖమ్మం రూరల్ రిపోర్టర్ సూర్య విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద హ్యూమన్ ఎక్సలెన్సీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానంద బోధనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారంసత్తుపల్లి శివారులో గల వివేకానంద కాంస్య విగ్రహ ప్రాంగణంలోరూ. 30 లక్షల వ్యయంతో నిర్మించిన వివేకానంద హ్యూమన్ ఎక్సలెన్సీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సమాజం నుంచి ఎంతో పొందిన మనం తిరిగి సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలి" అని వివేకానంద చేసిన బోధనలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ వివేకానందుని బాటలో నడుస్తూ ఆయన ఆశయ సాధనలో భాగంగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ కేంద్రం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి నిర్వాహకులు చీకటి శ్రీనివాసరావు, గట్టి వాసు , వార్డు కౌన్సిలర్లు, విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్ ఆశ

–"మిమ్మల్ని బలవంతులుగా చేసే ప్రతి ఆశయాన్ని స్వీకరించండి, బలహీనపరిచే ప్రతి ఆలోచనను తిరస్కరించండి."
–స్వామి వివేకానంద



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఈరోజు భారతదేశం గర్వించదగ్గ మహనీయ తాత్వికుడు స్వామి వివేకానంద జయంతి. ఆయన 1863, జనవరి 12న కోల్కతాలో జన్మించారు. అసలు పేరు నరేంద్రనాథ్ దత్త, తల్లిదండ్రులు భువనేశ్వరి దేవి మరియు విశ్వనాథ్ దత్త. హైందవ తత్వశాస్త్రాలను, వేదాంతాన్ని, మరియు యోగ శాస్త్రాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహా మనీషి. 1893, సెప్టెంబర్ 11న చికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సభలో స్వామి వివేకానంద ప్రసంగం భారత దేశ ఆధ్యాత్మికతను ప్రపంచమంతా ప్రశంసించేలా చేసింది. రామకృష్ణ పరమహంస ప్రభావంతో ఆయన ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించి ప్రియ శిష్యుడిగా మారారు. 1897లో రామకృష్ణ మిషన్ స్థాపించి, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లారు. ఆయన సేవలకు గుర్తుగా, భారత ప్రభుత్వం 1984 నుంచి జనవరి 12ను జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటోంది.

**–స్వామి వివేకానంద బోధనలు**

"లే, మేలుకో, లక్ష్యం సాధించే వరకు విశ్రమించకు." స్వామి వివేకానంద ఈ వాక్యాలతో యువతకు అద్భుతమైన సందేశం ఇచ్చారు. యువత దేశానికి వెన్నుముక అని, స్వతంత్ర ఆలోచన, విశ్వసౌభ్రాతృత్వం, త్యాగం, సహనశీలత లాంటి గుణాలు సమాజానికి బలమైన ఆధారంగా ఉంటాయని చెప్పారు. యువత దేశ నిర్మాణానికి అంకితమవ్వాలని, స్వీయ సాధికారతను అలవరచుకోవాలని, ఆదర్శంగా నిలవాలని బోధించారు. నైతికత, ఐకమత్యం, శాంతి, మరియు సామరస్యతను ప్రాధాన్యమైన మార్గదర్శక సూత్రాలుగా సూచించారు. ఈ బోధనలు నేటికీ యువతకు ప్రేరణ కలిగిస్తూ, కలలను సాకారం చేసుకోవడానికి మార్గం చూపుతాయి.

**నేటి యువత ఎదిరించే సవాళ్లు**

నేటి యువత పలు సవాళ్లను ఎదుర్కొంటోంది: నిరుద్యోగం, సోషల్ మీడియా ప్రభావం, మానసిక ఆరోగ్య సమస్యలు ( డిప్రెషన్) సమవయస్కుల ఒత్తిడి, మత్తు పదార్థాల దుర్వినియోగం, నైపుణ్య లోపం, మేధో వలసలు. ఈ సవాళ్లు యువత అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నాయి.

**యువత సాధికారతకు పరిష్కారాలు**

ఈ సవాళ్లను అధిగమించడానికి సామూహిక కృషి అవసరం. ప్రభుత్వం విద్యావకాశాలను విస్తరించాలి, నైపుణ్యాల అభివృద్ధికి ప్రోత్సహించాలి, ఉద్యోగ అవకాశాలను కల్పించాలి. కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం, ప్రేరణ శిబిరాలు నిర్వహించడం, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా యువతను సరైన దిశలో నడిపించవచ్చు. యువత సామర్థ్యాలను గుర్తించి, వారిని ఆత్మవిశ్వాసం కలిగిన నాయకులుగా తయారుచేయడం సమాజపు బాధ్యత.

**ముగింపు:**యువత దేశ భవిష్యత్తుకు పునాది. వారి సవాళ్లను ఎదుర్కోవడం సమాజపు సంయుక్త బాధ్యత. స్వామి వివేకానంద ఆశయాలతో ప్రేరణ పొందిన యువత దేశ నిర్మాణంలో తమ పాత్రను అంకితమవ్వాలి, కారుణ్యం మరియు ఐకమత్యం వంటి విలువలను కొనసాగిస్తూ, శాంతి, అభివృద్ధి పట్ల కట్టుబడి ఉండాలి. నేటి రోజును తాము రేపటి దేశ నిర్మాణానికి బాటలు వేసే రోజుగా నిర్ణయించుకోవాలి. స్వామి వివేకానంద బోధనలు మార్గదర్శకంగా నిలిపి, భారత దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దే యువతకు ప్రేరణాత్మకంగా మారాలి. యువత శక్తిని ఒక శక్తివంతమైన భారత నిర్మాణం వైపు మళ్లించుకుందాం.

జి. వెంకట రమణ
9866878769

# దివ్యాంగులు ఆర్థిక బలోపేతమైనప్పుడే నిజమైన అభివృద్ధి

–సాకలి ఐలమ్మ ట్రస్ట్ చైర్మన్ బుగ్గవీటి సరళ
–దివ్యాంగులకు ప్రభుత్వం అందించే సౌకర్యాలు వచ్చేందుకు ప్రయత్నిస్తా
–మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

దివ్యాంగులు ఆర్థికంగా బలోపేతమైనప్పుడే సమాజం నిజమైన అభివృద్ధి జరిగినట్లని వీరనారి ఐలమ్మ ట్రస్ట్ చైర్మన్ బుగ్గవీటి సరళ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. గత కొద్ది రోజులుగా మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యాలయ భవనంలో ఎస్ఆర్డిఎస్ ఎనేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో రెండవ బ్యాచ్ దివ్యాంగులకు వ్యాపార నైపుణ్య శిక్షణలో భాగంగా శనివారం వారికి సర్టిఫికెట్లను అందజేశారు. టిడి జేఏసీ చైర్మన్ పీవీ చలమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఐలమ్మ ట్రస్ట్ చైర్మన్ బుగ్గవీటి సరళ మాట్లాడుతూ... మండలంలో దివ్యాంగులకు శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు మాట్లాడుతూ... భవిష్యత్తులో మండల దివ్యాంగులకు ప్రభుత్వం తరపున వచ్చే అన్ని అవకాశాలని కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వికలాంగులు తమకున్న వైకల్యాలని అధిగమించి సకలాంగులకు స్ఫూర్తిదాయకంగా నిలబడాలని పిలుపునిచ్చారు.విశిష్ట అతిథిగా ఎస్బిఐ ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ చంద్రశేఖర్...మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో పది రోజుల పాటు దివ్యాంగులకు వ్యాపార నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణలో పాల్గొన్న వారందరికీ రుణాల కొరకు వారి అప్లికేషన్లను బ్యాంకులకు సిఫారస్ చేయడం జరుగుతుందన్నారు.వారి




అర్హతలను బట్టి అవకాశం ఉన్నవారికి రుణాలు కూడా లభిస్తాయని తెలిపారు.నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ... మండలంలోని దివ్యాంగులందరూ ఆర్థికంగా బలోపేతం అవ్వాలని అందుకు మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి వారు ఆర్థికంగా బలోపేతం కావడానికి అవసరమైన సహాయ సహకారాలను తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామన్నారు. ఎనేబుల్ ఇండియా తెలంగాణ స్టేట్ మేనేజర్ కొత్త మల్లికార్జున్ మాట్లాడుతూ ఇండియా నుండి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో దివ్యాంగులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వ్యాపార అభివృద్ధి శిక్షణలు ఇస్తున్నామన్నారు.అందులో భాగంగా నేలకొండపల్లి మండలాన్ని తెలంగాణలోనే ఒక మోడల్గా తీసుకొని దివ్యాంగుల సహాయ పరస్పర సంఘాలను మ్యాక్స్ ఆక్ట్ ద్వారా ఆరదివ్యాంగులకు శిక్షణ ఇచ్చి వారిని నైపుణ్యాభివృద్ధి పరులుగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడిపూడి విజ్ఞాన కేంద్రం ప్రతినిధి బండి పద్మ,ఐద్వా జిల్లా నాయకులు కొంగర ప్రభావతి,మండల అధ్యక్షురాలు బలుసు ప్రమీల,ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నాయకులు వల్లంచెట్ల భాస్కరరావు వికలాంగులు పాల్గొన్నారు.

# మాదిగ మండే గుండె చప్పుడు కళా మహా ప్రదర్శన ప్రారంభం

– ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో భాగంగా కళాకారుల చైతన్య యాత్ర ప్రారంభం
– లక్ష డప్పులు,వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. పమ్మి రవి , జానీ



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**

ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలో ఖమ్మంలో మాదిగల చైతన్య యాత్ర బాబుజగ్జీవన్ రామ్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు దిగ్విజయంగా సాగింది ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ రాష్ట్ర జిల్లా మండల నాయకత్వం డప్పులతో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ... ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలకై జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ మాదిగలను చైతన్యపరిచేందుకు చేపట్టిన రథయాత్ర బాబుజగ్జీవన్ రావ్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు డప్పు సప్పులతో కళాకారులు ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేస్తూ ఉషారుగా సాగింది.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ ,ఎమ్మెస్ పి అధ్యక్షులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ. ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తురుగంటి అంజయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు వంగూరి ఆనందరావు మాదిగ ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు ఇన్చార్జీలు నాయకులు మందకృష్ణ అభిమానులు తదితరులు

# 300 కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి

– మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిన రాయిగూడెం గ్రామస్తులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో నేలకొండపల్లి మండలం రాయి గూడెం గ్రామానికి చెందిన 300 కుటుంబాలు చేరాయి. సొసైటీ డైరెక్టర్ కోసూరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సూరేపల్లి సుజాత, సూరేపల్లి ప్రభాకర్, సూరేపల్లి ప్రేమ్ కుమార్ తదితరులు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# సంక్రాంతి శోభతో కళకళలాడిన స్మార్ట్ కిడ్జ్ పాఠశాల

**-పాఠశాల ప్రాంగణంలో భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సంబురాలు.**
**- హరిదాసు కీర్తనలు , గొబ్బెమ్మలు, రంగవల్లులతో కోలాహలం.**







ఖమ్మం (సూర్య బ్యూరో):
సంక్రాంతి పర్వదిన శోభతో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల శనివారం కళకళలాడింది.తెలుగు లోగిళ్లలో ప్రధానమైన పెద్ద పండుగ సంక్రాంతి పర్వదిన సంబురాలు స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఆనందోత్సవాలతో నిర్వహించారు. తెలుగుదనం , సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ప్రకృతి పండుగ సంక్రాంతి ని పాఠశాల విద్యార్థులు హుషారుగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో శోభాయమానంగా తీర్చిదిద్ది గొబ్బెమ్మలను నవధాన్యాలతో , గౌరీ మాతతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరిదాసు కీర్తనలు, డు డూ బసవన్నల ఆటపాటలతో , గాలిపటాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. భోగి పర్వదిన వేడుకలలో భోగి మంటలు వేసి భోగి కుండల్లో పొంగలి వండి అందరికీ పంచి చిన్నారులకు భోగి పండ్లు పోసే సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ధాన్య రాశులతో, పాడిపంటలతో కుటుంబ సభ్యులు సరదాగా సంబురంగా జరిపుతూ ఎడ్ల పందాలు, కోడిపందాలతో హుషారుగా నిర్వహించే సంక్రాంతి పర్వదిన సంబురాలు సన్నివేశాలు అందరినీ హూషారెత్తించాయి. రైతన్నలు జీవన నేస్తాలతో జరుపుకునే కనుమ పర్వదిన సంబురాలు అందరినీ అబ్బురపర చాయి. పాఠశాల చిన్నారులు బొమ్మల కొలువు పెట్టి మూడు పర్వదినాల వేడుకలను సంబురాల సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తెలుగింటి పర్వదినాలలో సంక్రాంతి పర్వదినానికి ప్రముఖ ప్రాధాన్య స్థానం ఉందన్నారు. చిన్నారుల నుంచి మొదలుకొని అన్ని వయసులవారు సంక్రాంతి సంబరాలలో పాల్గొని కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా అందరూ కలిసిమెలిసి ఈ ప్రకృతి పండుగను జరుపుకునే సాంప్రదాయం అనాదికాలం నుంచి ప్రతి ఒక్కరిని చైతన్యం చేస్తుందని తెలియజేశారు. మూడు పండుగలు కలిసిన పెద్ద పండుగ సంక్రాంతి సంబరాలు పల్లె, పట్టణం తారతమ్యం లేకుండా ఇంటింటా కోలాహలంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్లు 15% నుండి 20% పెంచాలి

**-మాలలపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు**
**-మాల మహానాడు జిల్లా నేతలు.**



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
జనవరి 11 ఖమ్మం నగరం మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం ఖమ్మం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగింది ఈ సమావేశమునకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ మాలలపై ఎమ్మార్పీఎస్ నాయకులు కళాకారులు చేస్తున్న అసత్య ప్రచారాలు దూషణలు మానుకోవాలని హెచ్చరించారు రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలను చైతన్య పరిచేందుకు మాలలపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని ప్రజలకు తెలియజేసేందుకు జనవరి 15 నుండి గ్రామాల్లో మండలాల్లో పర్యటించి మాలలను చైతన్య పరుస్తామని గుంతేటి తెలిపారు మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిన ఎస్సీ రిజర్వేషన్లను మాల మాదిగ ఉపకులాల లో లబ్ధి పొందిన వారు విద్య ద్వారా ప్రతిభ ఆధారంగా రిజర్వేషన్లను పొందారని మాదిగల అవకాశాలను మాలలు గుంజుకోలేదని అందరూ అభివృద్ధిని సాధించాలని లింగాల రవికుమార్ అన్నారు ఇప్పటివరకు మాల మాదిగ ఉప కులాల జనాభా ఎవరు ఎంత మేరకు రిజర్వేషన్లు పొందారో ప్రభుత్వపరంగా ఎలాంటి సర్వే జరగలేదని అలాంటప్పుడు మాలలే ఎక్కువ లబ్ధి పొందారని ఎలా అంటారని లింగాల ప్రశ్నించారు ప్రస్తుత జనాభా ప్రకారం 15% నుండి 20% కు ఎస్సీ రిజర్వేషన్ లు పెంచాలని ప్రైవేటు లో రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నేతలు వరద నరసింహారావు, దామల్ల సత్యనారాయణ, కొరివి దయానంద్, కొట్టే సుధాకర్ గాదరి బాబు, సప్పిడి ప్రభాకర్, దాసరి శ్రీనివాస్, తలారి రాధాకృష్ణ, పేరం మల్లయ్య, కొరివి భాస్కర్, కామ ప్రభాకర్, జి.శ్రీనివాస్, కరాటే వేణు, మేనయ్య, కొప్పుల రామారావు, కాసిమల్ల వెంకటేశ్వర్లు, ఫిరంగి, నరసింహారావు, గురుమూర్తి, గుండమాల అంజి, రెంటాల ఉపేందర్, బాలకృష్ణ మహిళా నాయకురాలు నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా 51వ డివిజన్లో ముగ్గుల పోటీలు

ఖమ్మం (సూర్య బ్యూరో):
51వ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమా – వీరభద్రం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది . ఈ ముగ్గుల పోటీలో సుమారు 475 మంది పాల్గొని ముగ్గులు వేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తాత మధు పాల్గొని బహుమతులు అందించారు . మొదటి బహుమతి వాషింగ్ మిషన్ బాసాని ఈశ్వర లక్ష్మి గెలుసుకున్నారు . ద్వితీయ బహుమతి దొడ్డ కవిత రెడ్డి పట్టీలు గెలుచుకున్నారు , తృతీయ బహుమతి చదలవాడ శోభారాణి టేబుల్ గ్రైండర్ గెలుచుకున్నారు . అలాగే మ్యూజికల్ చైర్ లో మొదటి తృతీయ బహుమతులు కూడా అందించారు . ఈ కార్యక్రమంలో తోట రామారావు , ఆర్ పి లు రజిత , పద్మ , వసంత , జల శ్రీను , అశోక్ , సుజాత , వసంత , లక్ష్మి , సాయి , శరత్ తదితరులు పాల్గొన్నారు .







# ఆటో డ్రైవర్‌లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.**



ఆటో డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని కూసుమంచి ఎస్ ఐ నాగరాజు తెలిపారు.రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా బుధవారం కూసుమంచి కేంద్రంలోని చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలని అన్నారు. ప్రతిరోజూ తమ వాహనాల కండిషన్ చెక్ చేసుకోవాలని, ప్రయాణికులను క్షేమంగా గమ్య స్థానాలకు చేర్చాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపందని, తక్కువ దూరం ఉన్న రాంగ్ రూట్ లో ప్రయాణించవద్దని తెలిపారు. ఆటోలు కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని,రోడ్డు మీద వెళుతున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలన్నారు.అతివేగం ప్రమాదకరమని, జాతీయ రహదారిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఆటోకు కచ్చితంగా నెంబర్ ప్లేట్ కలిగి వుండాలని, మైనర్ లకు వాహనాల ఇవ్వవద్దని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జాతీయ రహదారి భద్రత పెట్రోలింగ్ అధికారి సతీష్, చందు ,గోపి, సురేష్ పలువురు ఆటో డ్రైవర్ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణ ఇంగ్లీషు మీడియం జమ్మిబండ పాఠశాలలో అంబరాన్ని అంటిన సంక్రాంతి ముందస్తు సంబురాలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





ఈ సంక్రాంతి వేడుకలు ఏజీఎం రాంకి ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా, అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమం విజయవంతంగా పల్లెటూరి వాతావరణాన్ని తిరిగి సృష్టించింది, రోలు రోకలి, నవ్వారు మంచం, కోడిపుంజులు, గోవులు ,హరి దాసు వేషాలు ,ధాన్యం చెరకు ,గడలతో ,అరటి మట్టలతో పూర్తిగా వేసిన సెట్ ప్రేక్షకులను ఆకట్టుకుంది.. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులకు రంగోలి పోటీలు, బాలురకు గాలిపటాలు ఎగరేయడం పోటీలు నిర్వహించి పండుగ శోభను మరింత పెంచారు. చిన్న పిల్లలకు భోగి పల్లు పోసి వారికి దీవెనలందించారు.విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి చేసిన నృత్యాలు హైలెట్‌గా నిలిచాయి.ముఖ్య అతిథి, ఏజీఎం యస్.రాంకి మాట్లాడుతూ, పిల్లలు సంప్రదాయాల విలువను అర్థం చేసుకోవడానికి మరియు అభినందించడానికి సంక్రాంతి వంటి పండుగలను జరుపుకోవడం మన సంప్రదాయాలను గౌరవించడం ఈ తరం పిల్లలకు చాలా అవసరం అని తెలిపారు..రంగోలి పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించిన స్థానిక కార్పొరేటర్ సరిపుడి రమాదేవి గారు ప్రత్యేక అతిథిగా హాజరై కార్యక్రమం మరింత శోభాయమానంగా జరిగింది.ఆర్ఐ యం. క్రాంతి కుమూర్, హై స్కూల్ జోనల్ కో ఆర్డినేటర్ ప్రవీణ్,చాంప్స్ కో ఆర్డినేటర్ వినోద లక్ష్మి,కిడ్స్ జోనల్ కో ఆర్డినేటర్ నీలిమ ,ప్రిన్సిపల్ రేఖ, ఏఓ నర్సింహారావు, వీపీలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యను సాంస్కృతిక విలువలతో మిళితం చేయడంలో పాఠశాల నిబద్ధతకు ఈ వేడుక నిదర్శనం, పండుగ మరియు సాంస్కృతికంగా సుసంపన్నమైన అనుభవాన్ని ప్రతి ఒక్కరికీ మధురమైన జ్ఞాపకాలను మిగిల్చింది.



## సంక్రాంతి పంటల పండుగ రైతన్నల పండుగ

### షేక్ అబ్దుల్ బాసిత్, మోడ్రన్ ఇఖ్రా స్కూల్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** సంక్రాంతి పంటల పండుగ అని, ఇది కులమతాలకు అతీతంగా రైతన్నలకు సంఘీభావం తెలుపుతూ అందరు జరుపుకోవలసిన పండుగ అని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. శనివారం కొత్తగూడెం మునిసిపాలిటీ లోని 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పండించిన పంట దిగుబడి ఇంటికి తెచ్చుకుని కొత్త ఆశలు, ఆశయాలతో నూతన జీవితానికి నాంది పలుకుతూ రైతన్నలు జరుపుకునే పండుగ సంక్రాంతి అని ఇది కులమతాలకు అతీతంగా అందరూ జరుపుకొన వలసిన పండుగ అని అన్నారు. మనందరికీ అన్నం పెట్టే రైతన్నను మనమందరం గౌరవించాలని,ప్రతి విషయంలోనూ వారికి పెద్ద పీట వేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతుల మీద చేసిన ప్రసంగాలు, ప్రదర్శనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, ఉపాధ్యాయులు సరస్వతి, శిరీషా, లక్ష్మి ప్రసన్న, సల్మా , అనితా, నుసరత్, ఖాజా, విజయలక్ష్మి, నీలా ,లతీఫా తదితరులు పాల్గొన్నారు.

## మారు పేర్లు సవరించాలి,,విజిలెన్స్ కేసులు పరిష్కరించాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేబీసీసీఐ, సభ్యులు మంద నరసింహారావు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)-** సింగరేణిలో మారుపేర్లతోఉద్యోగంలో చేరిన కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని సింగరేణి కాలనీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. శనివారం సెంట్రల్ వర్క్ షాప్ గేట్ మీటింగ్లో నరసింహారావు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం లో చేరడానికి ఇబ్బంది పడుతున్న తరుణంలో మారుపేర్ల తో సింగరేణిలో చాలా ఉద్యోగాన్ని సంపాదించుకున్నారు. అలాంటి కార్మికులు నేడు సంస్థకు ఉత్పత్తిలో, రాష్ట్ర ప్రగతిలో సర్వీస్ ను అందించిన కార్మికులు ఆధార్ కార్డు లింక్ చేసే తరుణంలో ఇబ్బందులకు గురవుతున్నారని అట్టి సమస్యను పరిష్కరించాలని గత కోరుతున్న కూడా సమస్య పరిష్కారం కావడంలేదన్నారు. 2020 ఆగస్టులో ఏఐటియుసి, ఐఎన్ టియుసి, సిఐటియు, హెచ్ ఎంఎస్, బిఎంఎస్, ఐదు జాతీయ కార్మిక సంఘాలు టీబీజీకేఎస్ సంఘం కూడా ఈ సమస్యపై ఏకాభిప్రాయానికి వచ్చి యాజమాన్యంతో ఒక ఒప్పందానికి వచ్చి , ఒక కమిటీని వేసి సమస్య పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందని, కానీ ఇప్పటివరకు సమస్య సమస్యగానే మిగిలిందన్నారు. దీనివల్ల చాలామంది కార్మికులు రిటైర్డ్ అవుతూ పెన్షన్ తీసుకునే తరుణంలో ఇబ్బందులకు గురవుతున్నారని , ఉద్యోగంలో ఉన్నవారు ఇబ్బందులతో ఆవేదనకు లోనౌవుతున్నారని, కొన్ని కేసులు విజిలెన్స్ కు పంపించడంతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇలాంటి కేసులను ఒక్కసారి యాజమాన్యం ఆలోచించి మారుపేర్లు సవరించాలని కోరారు. భవిష్యత్తులో ఎలాంటి చిక్కులు రాకుండా వారికి న్యాయం చేయాలన్నారు. బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ సొంతింటి పథకం అమలు చేస్తే అలవెన్సుల పై ఇన్కమ్ టాక్స్ సమస్య కూడా పరిష్కరించబడుతుందని, ప్రభుత్వానికి , యాజమాన్యానికి, కార్మికులకు లాభం చేకూరుతుందని సంస్థ ప్రతిష్ట మరింత పెరుగుతుందనేసి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు రాష్ట్ర మంత్రులకు , సింగరేణి యాజమాన్యానికి సమర్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గాజుల రాజారావు, వై వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రమేష్ బాబు, గడల నరసింహరావు నాజర్, శశికిరణ్ పాల్గొన్నారు.

## మిడియేషన్‌లో శిక్షణ పొందిన న్యాయవాదులకు సర్టిఫికెట్లు అందించిన తెలంగాణ హై కోర్టు జడ్జిలు

### ట్రైని మిడియేటర్స్ గా అడపాల పార్వతి, మహమ్మద్ సాదిక్ పాషా



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** భారత సుప్రీంకోర్టు ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మిడియేషన్ అండ్ ఆర్బిటేషన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని తెలంగాణ జూడిషియల్ అకాడమీ లో జరిగిన ఐదు రోజుల ట్రైనింగ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు నుండి ప్రాతినిధ్యం వహించారు. ఈ మిడియేషన్ లో శిక్షణ పొందిన న్యాయవాదులు అడపాల పార్వతి, మహమ్మద్ సాదిక్ పాషా, లకు ట్రైనింగ్ అనంతరం జూడిషియల్ అకాడమీ లో జరిగిన కార్యక్రమంలో ట్రైని మిడియేటర్స్ గా సర్టిఫికెట్లు అందించిన తెలంగాణ జూడిషియల్ అకాడమీ ప్రసిడెంట్, హై కోర్టు జస్టిస్ పి.సామ్ కోశి, తెలంగాణ మిడియేషన్, ఆర్బిటేషన్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షులు హైకోర్టు జస్టిస్ కే.లక్ష్మణ్ , తెలంగాణ మిడియేషన్, ఆర్బిటేషన్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యులు హైకోర్టు జస్టిస్ జే. శ్రీనివాస్ రావు పాల్గొని సర్టిఫికెట్స్ అందజేశారు.

## డాక్టర్ ఎ. పి. జె. అబ్దుల్ కలాం నేషనల్ అవార్డును "సామాజిక సేవ" కేటగిరీలో నల్లా సురేష్ రెడ్డి ఎన్నిక



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్.ఎ) నేషనల్ కమిటీ అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరిగే అవార్డుల వేడుకలలో భాగంగా, 17వ నేషనల్ కాన్ఫరెన్స్ గత ఏడాది డిసెంబర్ 15వ తేదీన లోధీ రోడ్ న్యూఢిల్లీలో బీఎస్.ఎ జాతీయ అవార్డుల కమిటీ రమేష్ కుమార్ నుండి నల్లా సురేష్ రెడ్డికి ఫోన్ కాల్ మెసేజ్ ఇస్తూ మీరు గత ఎనిమిది సంవత్సారాలుగా ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి మా స్థానిక బృందం ద్వారా వివరాలను సేకరించి మీ నామినేషన్ ను పరిశీలించి, (బీఎస్.ఎ) జాతీయ కమిటీ వారు డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం నేషనల్ అవార్డ్ సామాజిక సేవ కేటగిరీలో రికమెండ్ చేసాం అని తెలియచేసారు. సురేష్ రెడ్డి గత ఎనిమిదేళ్లుగా చేసిన సేవలలో కొన్ని కమిటీ వారు క్షుణ్ణంగా పరిశీలించారు. కోవిడ్ సమయంలో 2020-2021 రెండు సంవత్సరాలు శ్యామలా గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ పేరుపై మారు మూల గిరిజన తండాలలో, పల్లెల్లో నిత్యావసర సరుకులు, మెడిసిన్స్, బట్టలు, స్యాని టైజర్స్, నోస్ మాస్క్ లు అందించారు. అలాగే కోవిడ్ వ్యాధి గ్రస్తులకు సేవలను అందించారు. ఎందరో పేద విద్యార్థులకు ఫీజులు, బుక్స్, నూతన వస్త్రాలు, బస్సు చార్జెస్ చెల్లించడం, అనేక గుప్త దానాలు చేయడం, పెద్దమ్మతల్లి గుడి వద్ద నూతన శివాలయం నిర్మాణం పూర్తి చేయడం, గుడిపాడు గ్రామంలోని కాకతీయుల కాలం నాటి శ్రీ శ్రీ శ్రీ మోక్ష వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం పునఃనిర్మాణం, పాల్వంచ ప్రింట్ ,ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ నిర్మించి ఆగష్టు -2024, 5 రెవిన్యూ మినిస్టర్ గారిచే స్థానిక ఎమ్మెల్యే , ఇతర ప్రముఖుల సమక్షంలో ప్రారంభోత్సవం చెయ్యడం జరిగింది. అలాగే సీతానగర్ కాలనీ నందు ఒక దివ్యంగునికి ఆర్టిఫిషల్ లెగ్ ఏర్పాటు, అలాగే ప్రతి సంవత్సరం డాక్టర్ శ్యామలా గోపాలన్ పుట్టిన రోజు సందర్భంగా ఎన్నో రకాల సేవలు "రెడ్ క్రాస్" వారి సహాయంతో బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ ఏర్పాటు, కంటి, పంటి పరీక్షలు చేసి వారికి కళ్లద్దాలను, దంత మార్పిడులను చేయించడం, దివ్యంగులకు ట్రై సైకిల్స్ ని అందించడం ఇలా ఎన్నో కార్యక్రమాలు చేసారు.

## ఏజెన్సీ ప్రాంతాలను కలుపుకొని కొత్తగూడెం కార్పొరేషన్ చేసే ఆలోచన విరమించుకోవాలి

### సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావత్ శ్రీనివాస్ నాయక్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ ) -** ఏజెన్సీ ప్రాంతాలను కలుపుకొని కొత్తగూడెం కార్పొరేషన్ చేసే ఆలోచన విరమించుకోవాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావత్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో జరిగిన సేవాలాల్ సేన ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ కొత్తగూడెం పరిధిలోని రామవరం పాల్వంచ ఏజెన్సీ ప్రాంతం, సుజాతనగర్ మండల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీ లను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం మమ్మాటికి గిరిజన హక్కులను, హరించడమే అవుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే గిరిజనులకు రావాల్సిన ఫలాలు, హక్కులు, చట్టాలు నీరు గారే ప్రమాదం ఉందన్నారు. కార్పొరేషన్ వ్యవస్థకు కార్పొరేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ధి చేకూరే విధంగా ఈ ఏర్పాటు ఉందని ఆయన ధ్వజమెత్తారు. గిరిజన చట్టాలు హక్కులను కాలరాసే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల 1/70 పిసా చట్టాల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారుతుందని, ఉపాధి గ్రామీణ పథకం గిరిజనులు, రియల్ ఎస్టేట్ , కార్పొరేట్ శక్తులతో గిరిజనేతరుల మెప్పు కోసమే కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు తెరమీదకు తీసు కోస్తున్నారన్నారు. దీన్ని తిప్పి కొట్టడానికి ఈనెల 20న సేవాలాల్ సేన ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ బద్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు నాగేష్, సేవాలాల్ సేన సుజాతనగర్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్, వంశీ రాథోడ్, రాజా నాయక్ వీరేందర్ నాయక్, వినోద్ నాయక్, ప్రశాంత్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో బలమైన విప్లవ కార్మిక ఉద్యమం నిర్మిద్దాం

### ఈనెల 18 న కొత్తగూడెంలో ఐఎఫ్‌టియువిలీన సభ

### జయప్రదం చేయాలని పోస్టర్స్ ఆవిష్కరణ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)-** భారతదేశంలో బలమైన విప్లవ కార్మిక ఉద్యమం నిర్మించాలని ఆ వైపుగా విస్తరణ కై విప్లవ కార్మిక సంఘాల ఐక్యం కావాల్సిన అవసరం ఉందని కోరుతూ భావించి ఈ నెల 18 న కొత్తగూడెం లో కొత్తగూడెం క్లబ్ లో జరుగు ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం కొత్తగూడెం రైటర్ బస్తీ లోని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం ఐఎఫ్‌టియు కార్యదర్శి రాసుద్దీన్ అధ్యక్షతన జరిగింది. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమమును ఉద్దేశించి ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే సీతారామయ్య మాట్లాడుతూ దేశ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న తీవ్ర సవాళ్లు కార్మిక వర్గాన్ని తమ మౌలిక సమస్యలపై సమరశీల పోరాటాలని నీరు కారుస్తూ సంస్కరణ వాదం,ఆర్థికవాదం పోరాటాలకే పరిమితం చేసిందని, అందుకు ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే దేశంలోని ఐఎఫ్‌టీయులు విలీనం అవుతున్నాయని బలమైన విప్లవ కార్మిక సంఘంగా నిర్మించబోతున్నామన్నారు. దేశంలో ఫాసిజం ప్రమాదం పెరుగుతుందని ఆర్ఎస్ఎస్ మార్గ నిర్దేశంలో దళారి వర్గం కేంద్రమైన బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని మొత్తం 44 లేబర్ కోడ్ లను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ గా చేసి కార్మిక హక్కులను కాల కాలరాస్తుందని అందులో భాగంగానే యూనియన్ల రద్దు కై కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఒక గుర్తింపు సంఘమే యూనియన్ గా ఈ ప్రభుత్వాలు గుర్తించే విధంగా చట్టాలను తయారు చేస్తున్నారన్నారు. మరొకవైపు ప్రశ్నించే సంఘాలను, హక్కులకై కలబడే నాయకులను నిర్బంధిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మిక వర్గం బలోపేతం కావలసిన అవసరం ఉందని, అందులో భాగంగానే ఈ దేశంలో విప్లవ కార్మిక సంఘాలు ఐక్యమవుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా కొత్తగూడెంలో ఈనెల 18 న జరిగే భారీ ర్యాలీ సభను జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ సభలకు ముఖ్యవక్త లుగా ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ, జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు, పి ప్రసాద్, టి శ్రీనివాస్, ఎం శ్రీనివాస్, ఆర్ జనార్ధన్, బి ప్రదీప్, రాష్ట్ర అధ్యక్షులు అనురాధ, ఐ కృష్ణ, రాష్ట్ర కార్యదర్శులు ఎం శ్రీనివాస్, ఆర్ జనార్దన్ లు పాల్గొంటారని తెలిపారు.కార్మికులు కర్షకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్, కోశాధికారి మోతుకూరి మల్లికార్జునరావు, జిల్లా కమిటీ నాయకులు యసారపు వెంకన్న, వాసు,శరత్, గడ్డం నగేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరముగా జరుగుతున్న కిన్నెరసాని పైపులైన్ పనులు

### పైప్ లైన్ పనులను పరిశీలించిన కౌన్సిలర్ మునిగడప పద్మ, డి ఈ రవికుమార్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరంలో రూ 124 కోట్లతో జరుగుతున్న పైపు లైన్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు కృషితో కొత్తగూడ నియోజకవర్గ మహిళలు మంచినీటిపై పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని రూ 124 కోట్ల తో కిన్నెరసాని మంచినీటి పథకానికి మంజూరు చేయించి గత ఆరు నెలల క్రితం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. దానిలో భాగంగా రామవరం లో పైప్ లైన్ నిర్మాణం ముమ్మరంగా సాగుతుందని తెలిపారు. సుమారు ఎనిమిది నెలల్లో ఎమ్మెల్యే కృషితో మహిళల నీటి కష్టాలు తీరుతాయని ఆమె ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. అలాగే ప్రధాన పైప్లైన్ పనులు పూర్తి కాగానే రామవరం లోని శ్రీనివాస టాకీస్ ఏరియాలో నిర్మాణమైన రెండు అతి పెద్ద ట్యాంకులుకి నీళ్లు ఎక్కించినట్లయితే రామవరం ప్రజల నీటి కష్టాలు తీరుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పైపులైన్ పనులను పరిశీలించేందుకు వచ్చిన మున్సిపల్ డి ఈ రవికుమార్ తో కలిసి పనులను పరిశీలించారు. శనివారం మార్కెట్లో ఆమె మాట్లాడుతూ మార్కెట్లో పైప్ లైన్ వల్ల గుంతల మయమైన రోడ్డు ప్లేస్ లో నూతన రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి నూతన రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే నిర్మాణ పనులు వ్యాపార వర్గానికి, వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. అలాగే రోడ్డుమీద లేస్తున్న డస్ట్ కు ట్యాంకర్లతో నీళ్లు చల్లి శుభ్రం చేయాలని అధికారులకు కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ పనులను పరిశీలించిన మున్సిపాలిటీ డి ఈ రవికుమార్, తో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, ఏరియా పెద్దలు జాకీర్ ,సలీం, సుభాష్, మక్కడు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సిపిఆర్ఎంస్, ఎన్ఈ సభ్యత్వం కోసం సర్క్యులర్ జారీ చేయాలి

### ఏబికేఎంఎస్, బిఎంఎస్ కార్యదర్శి పి.మాధవ నాయక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల రాయ్‌పూర్‌లో నిర్వహించిన సిపిఆర్ఎంస్, ఎన్ఈ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల 6వ సమావేశంలో నిర్ణయించిన మేరకు సిపిఆర్ఎంస్, ఎన్ఈ సభ్యత్వం కోసం సర్క్యులర్ జారీ చేయాలని ఏబికేఎంఎస్, బిఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో ఏ కారణంతోనైనా ఇప్పటివరకు సిపిఆర్ఎంస్, ఎన్ఈ (సవరించిన) స్కీమ్‌లో సభ్యులుగా చేరని, అర్హత ఉన్న వారందరికీ ఈ స్కీములో చేరేందుకు మరో అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు. దీని ఫలితంగా, కోల్ ఇండియా యాజమాన్యం గత ఏడాది డిసెంబర్ 23తేదీన సర్క్యులర్ విడుదల చేసిందని తెలిపారు. సదరు సర్క్యులర్ ద్వారా రూ 60వేలు చెల్లించి ఈ స్కీమ్‌లో సభ్యులుగా చేరడానికి అవకాశం కలపించడం జరిగిందన్నారు. అయితే, సింగరేణి యాజమాన్యం ఇంతవరకు ఈ సర్క్యులర్‌ను జారీ చేయకపోవడం వల్ల ఉద్యోగ విరమణ పొందిన కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ కారణంగా కోల్ ఇండియా సర్క్యులర్‌ను పరిగణలోకి తీసుకుని, సింగరేణి యాజమాన్యం వెంటనే సర్క్యులర్ విడుదల చేయాలని కోరుతున్నామన్నారు.ఈ నేపథ్యంలో, పదవీవిరమణ పొందిన సింగరేణి కార్మికులలో సిపిఆర్ఎంస్, ఎన్ఈ స్కీమ్‌లో చేరని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, ఇప్పటికే సగం డబ్బులు చెల్లించి రూ. 5 లక్షల స్కీమ్‌లో ఉన్నవారు మిగిలిన డబ్బులు చెల్లించి రూ. 8 లక్షల స్కీమ్‌లో సభ్యత్వం పొందాలని కోరారు.

# ఐఎన్‌టియూసి సెంట్రల్ కమిటీ సెక్రటరీని సన్మానించిన రజాక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)-** జెవిఆర్ ఓసీ ఐఎన్‌టియూసి పిట్ సెక్రటరీ నీలపాల రామారావు అలాగే సీనియర్ ఐఎన్‌టియూసి నాయకులు రావి నాగేశ్వరావుని యూనియన్ పరంగా చేసిన కృషి ని గుర్తించి ఐఎన్ టియూసి సెంట్రల్ కమిటీలో "సెంట్రల్ సెక్రటరీ" గా స్థానం కల్పియటం జరిగింది. ఈ సెంట్రల్ సెక్రటరీ పోస్ట్ వచ్చినందుకు గాను రావి నాగేశ్వరావుని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో ఉద్యోగులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రావి నాగేశ్వరావు కార్మిక సోదరుల అందరికి ధన్యవాదములు తెలియజేసారు. అలాగే తన పై నమ్మకం తో ఈ సెంట్రల్ సెక్రటరీ పోస్ట్ వచ్చినందుకు గాను జనక్ ప్రసాద్ సెక్రటరీ జనరల్, మినిమమ్ వెజ్ బోర్డు చైర్మన్ , త్యాగరాజన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ,ఆల్బర్ట్ జనరల్ సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు ధన్యవాదములు తెలియజేసారు. ఈ యొక్క సన్మాన కార్యక్రమం లో ఐఎన్ టియూసి బ్రాంచ్ సెక్రటరీ బట్టి విక్రమార్క, జాయింట్ సెక్రటరీ నాగప్రకాష్,ఐఎన్ టియూసి సీనియర్ నాయకులు చెన్నకేశవరావు, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసార్ల సమ్మయ్య,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటి,కిషన్ రావు,మురళి కృష్ణ,రఫి దావుద్, కొమరయ్య,రాజేందర్, శ్రీకాంత్,మోహిన్, కలవల శ్రీను, పోశం శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకటస్వామి, కట్ల కృష్ణ, మంగళగిరి శ్రీను, రాజు, కరీమ్, శ్రీను, రాంచందర్ రాజయ్య, డివి రావు,షరీఫ్, రమేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద జయంతి సందర్భంగా ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతులు అందజేసిన గుండా శ్రీనివాస్




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) -** మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని భారతీయ సంస్కృతిని చాటి చెప్పిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలికలకి జూనియర్ అండ్ సీనియర్ విభాగాల యందు ముగ్గుల పోటీలు వివేకానంద సేవ సమితి వారి ఆధ్వర్యంలో సేవా సమితి గౌరవ అధ్యక్షులు గుమలాపురం సత్యనారాయణ ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. భారతీయ సంస్కృతిని మనమందరం కాపాడాలని చదువరులైన మీరందరూ ఉదయాన్నే లేచి బాగా చదివి ఉన్నత స్థాయిని పొందగలరని తెలిపారు. విజేతలైన శ్రావణి, స్రవంతి, తదితరులకు బహుమతులు అందజేసారు. ఈ పోటీల కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా సింగరేణి కేజియం ఏరియా సింగరిని సేవా సమితి అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి ఆదిలక్ష్మి , సింగరేణి కార్పొరేటు సింగరేణి సేవా సమితి సభ్యురాలు పుష్పలత న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ రమేష్, ఝాన్సీ లక్ష్మి, మేరీ కాలేజీ అధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల కలలను కాపాడుకోవాలి





### మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి , కౌన్సిలర్ రుక్మాంగాధర్

**కొత్తగూడం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)-** మున్సిపాలిటీ పరిధిలో 35 వార్డ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన కొత్తగూడెం ఫుడ్ కోర్ట్ స్టాల్స్ వారు సంక్రాంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి , స్థానిక కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాపు సీతలక్ష్మి, బండారి మాట్లాడుతూ మహిళా మణులు పరిచిన ముత్యాల ముగ్గులో సంక్రాంతి సందడి, సంస్కృతి సాంప్రదాయాలు కనిపించాయని తెలిపారు. మహిళలు ముగ్గుల కలపై అవగాహన పెంపొందించుకోవడంతోపాటు జీవన విధానంలో బాగం చేసుకోవాలని అన్నారు. ముగ్గు అనేది ఇంటి వాకిలి మరి ఇంటి లోపల అందంగా అలంకరించే ప్రాచీన కాలం నుండి వస్తున్న భారతీయ సాంప్రదాయమని వారు తెలిపారు. కొత్తగూడెం ఫుడ్ కోర్టు సభ్యురాళ్ళు ముగ్గులు పోటీలో విజేత లైన వారికి మొదటి బహుమతి రాజ్యలక్ష్మి, ద్వితీయ బహుమతి దీపిక, తృతీయ బహుమతి సరోజ, నాలుగో బహుమతి ఏ రజిత, ఐదోవ బహుమతి ఏ లక్ష్మి లకు బహుమతులు అందజేసారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బండారి దంపతులు చిరు బహుమతులు అందజేసారు. అదేవిధంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న ఐదుగురికి కోక కోలా ఏరియా సేల్స్ మేనేజర్ కుమార్ స్వామి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోసమైక్య అధ్యక్షురాలు, సలహాదారులు మునిగ సుజాత, సలహాదారులు బి రజిత, ఫుడ్ కోర్టు అధ్యక్షురాలు గడ్డపారవ లక్ష్మీ, కమిటీ నిర్వాహకులు రాజేశ్వరి,కే వనజ, అనిత, మునిగ జానకి, సృజన, రజిత, నాగమణి, దివ్య తోపాటు మహిళలు, బస్తి పెద్దలు, రజనీకాంత్ బండారి ,మోహన్, జానీ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరంగా ముగిసిన సంక్రాంతి ముగ్గుల పోటీలు

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని బాబుక్యాంప్ గ్రామపంచాయతీలో దుర్గారాసి లక్ష్మి వెంకన్న దంపతుల ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు విజయవంతం గా నిర్వహించారు. విజేతలకు దుర్గారాసి లక్ష్మి వెంకన్న దంపతులు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రంగాకిరణ్, ప్రముఖ విద్యావేత్త చౌదరి,చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబుక్యాంప్ మాజీ ఉపసర్పంచ్ పొలమూరి శ్రీనివాస్, కొత్తగూడెం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జమలయ్య,ప్రముఖ వ్యాపారవేత్త చావా శ్రీనివాస్,మద్దెల శివ కుమార్,ఎన్.కే.నగర్ మాజీ సర్పంచ్ సుగుణ రాంజీ దంపతులు,ఎన్.కే నగర్ మాజీ ఉపసర్పంచ్ యాంౡ మహేష్,సీనియర్ జర్నలిస్ట్‌లోగాని శ్రీనివాస్, చుంచుపల్లి మండల కౌన్సిల్ సభ్యుడు ఎండీ.బాబ్జి,బాబుక్యాంప్ సిపిఐ నాయకులు అల్లాకొండ కోటి,జోగా అమ్ములు, కాలనీ వాసులు,డీవీకే యూత్ సభ్యులు పాల్గొన్నారు.



